తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న ' తరంగాలు ' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గద్దం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
ఆదివారం
17 మార్చి 2024
సంపుటి : 01
సంచిక : 289
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna



# దేశంలో మోగిన ఎన్నికల నగారా




- 7దశల్లో పార్లమెంట్ ఎన్నికలు
- పార్లమెంట్‌తో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికలు
- అమల్లోకి వచ్చిన ఎన్నికల కోడ్
- మే 13న ఎపి, తెలంగాణ ఎన్నికలు
- అదేరోజు కంటోన్మెంట్ ఉప ఎన్నిక
- ఏప్రిల్ 19న తొలిదశ ఎన్నికల పోలింగ్
- ఏప్రిల్ 26న రెండో దశ ఎన్నికల పోలింగ్
- మే 7న మూడో దశ ఎన్నిలక పోలింగ్
- మే 13న నాలుగో దశ ఎన్నికల పోలింగ్
- మే 20న ఐదో దశ ఎన్నికల పోలింగ్
- మే 25న ఆరోదశ ఎన్నికల పోలింగ్
- జూన్ 4న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల కౌంటింగ్
- అదేరోజు ఫలితాల ప్రకటన
- దేశంలో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు



తరంగాలు -న్యూఢిల్లీ

దేశంలో సార్వత్రిక ఎన్నికల నాగారా మోగింది. పార్లమెట్ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం విడుదల చేసింది. దేశవ్యాప్తంగా ఏదుదశల్లో పార్లమెంట్ ఎన్నికలు నిర్వహించబోతున్నారు. ఎన్నికల కోడ్ వెంటనే అమల్లోకి వచ్చింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో ఒకేరోజు ఎన్నికలు జరుగనున్నాయి. శనివారం న్యూఢిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. లోక్‌సభతోపాటే నాలుగు రాష్ట్రాలు, ఒక కేంద్రపాలిత ప్రాంతానికి సంబంధించిన అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను కూడా ప్రకటించింది. శనివారం మధ్యాహ్నం 3 గంటలకు భారత ముఖ్య ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్, ఎన్నికల కమిషనర్‌లు సుఖ్‌బీర్ సింగ్ సంధూ, జ్ఞానేశ్ కుమార్ ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి ఎన్నికల షెడ్యూల్‌ను వెల్లడించారు. లోక్‌సభకు మొత్తం ఏడు దశల్లో ఎన్నికలు జరగనున్నాయి. తొలిదశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 19న -మిగతా 2 లో

## కేంద్రం నిధులతోనే
# తెలంగాణ అభివృద్ధి



- పదేళ్లుగా తెలంగాణను దోచుకున్న కెసిఆర్
- ఇప్పుడు కాంగ్రెస్ వంతు వచ్చింది
- మరోమారు గెలుపు బిజెపిదే
- ఎన్నికల ప్రకటనకు ముందే ఫలితం తేలిపోయింది
- అత్యధిక సీట్లతో బిజెపిని బలపర్చండి
- ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేసి చూపాం
- నాగర్‌కర్నూలు సభలో ప్రధాని మోడీ

తరంగాలు-నాగర్‌కర్నూల్,

కేంద్రంలో వరుసగా మూడోసారి బిజెపి గెలవాలని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. ఎన్నికల నోటిఫికేషన్‌కు ముందే బిజెపి గెలుపు ఖాయమైందని అన్నారు. దేశంలో మరోమారు మోడీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. నాగర్‌కర్నూల్ లో జరిగిన బీజేపీ విజయ సంకల్ప బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోదీ ఈ వ్యాఖ్యలు చేశారు. నాగర్‌కర్నూల్ లో నిర్వహించిన పార్టీ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడారు. భారాస పట్ల ప్రజలు తమ కోపాన్ని అసెంబ్లీ ఎన్నికల్లో చూపారని చెప్పారు. పదేళ్లుగా తెలంగాణ ప్రజల కలలను భారాస, కాంగ్రెస్ చిదిమేశాయన్నారు. ఇన్నేళ్లు భారాస అవినీతికి పాల్పడితే ఇప్పుడు తమ వంతు వచ్చిందని కాంగ్రెస్ భావిస్తోంది. భారాస, కాంగ్రెస్ అనే రెండు విసుర్రాళ్ల మధ్య తెలంగాణ నలిగిపోయిందన్నారు. రాష్ట్రాన్ని నాశనం చేసేందుకు కాంగ్రెస్‌కు ఈ ఐదేళ్లు చాలని ప్రధాని దుయ్యబట్టారు. భాజపాను గెలిపించండి.. మీ -మిగతా 2 లో



# ఏడు రోజులు కవిత కస్టడీ

-వారం రోజుల ఇడి కస్టడీకి అనుమతి
-పదిరోజుల కస్టడీ కోరిన ఇడి అధికారులు

న్యూఢిల్లీ: ఢిల్లీ మద్యం పాలసీ కేసులో ఎమ్మెల్సీ కవితకు రౌస్ అవెన్యూ కోర్టు ఈడీ కస్టడికి అనుమతించింది. ఈ నెల 23 వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ప్రతి రోజు కుటుంబ సభ్యులను కలిసేందుకు కవితకు కోర్టు అవకాశం కల్పించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. -మిగతా 2 లో

# వైఎస్సార్ సంకల్పాన్ని నిలబెట్టేవారే వారసులు



- వైఎస్ ఏనాడూ బిజెపికి తలవంచలేదు
- ఎపికి నాయకులు కాదు..ప్రశ్నించేవారు కావాలి
- షర్మిల మాత్రమే ఎపి గొంతుక కాగలదు
- రాజధాని, పోలవరం లేని ఎపిగా మార్చారు
- మనమంతా కలసి పోరాడితే తెలుగోళ్ల జోలిక రారు
- ఢిల్లీలో మోడీని..గల్లీలో కేడీని ఓడించి తెలంగాణలో అధికారం చేపట్టాం
- విశాఖ సభలో సిఎం రేవంత్ రెడ్డి ఉద్వేగపూరిత ప్రసంగం


2 లో

## కార్పోరేట్ క్రీడలో
# బలవుతున్న పిల్లలు

-ఒత్తిడి చదువులతో మంటగలుస్తున్న జీవితాలు
-ఆందోళన కలిగిస్తున్న వరుస ఆత్మహత్య ఘటనలు



7 లో



# బీఎస్పీకి ఆర్ ఎస్ పి రాజీనామా

-బిఎస్పీకి రాజీనామా చేసిన అధ్యక్షుడు ప్రవీణ్ కుమార్
-కొత్త మార్గంలో పయనించాల్సిన సమయం వచ్చిందని వెల్లడి
-వెనువెంటనే బిఆర్ఎస్ అధినేత కెసిఆర్‌తో భేటీ

హైదరాబాద్,): తెలంగాణ రాజకీయాల్లో మరో సంచలనం చోటుచేసుకుంది. బహుజన్ సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆ పార్టీని వీడారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. కొత్త మార్గంలో ప్రయాణించాల్సిన సమయం వచ్చిందని, పార్టీని వీడటం -మిగతా 2 లో

# కాంగ్రెస్‌ను టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే

- రానున్న పార్లమెంట్ ఎన్నికలు రెఫరెండమే
- వంద రోజుల పాలనే ఇందుకు నిదర్శనం
- ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలు చేసాం
- ప్రజలిచ్చిన తీర్పుతో ముందకు సాగుతున్నాం
- కవిత అరెస్ట్ అంతా మోడీ, కెసిఆర్ డ్రామాలు
- పార్లమెంట్ ఎన్నికల ముందు కొత్త నాటకం
- వందరోజుల పాలనపై సిఎం రేవంత్ రెడ్డి



తరంగాలు-హైదరాబాద్

'మార్పు కావాలి.. కాంగ్రెస్ రావాలి' అనే నినాదంతో ప్రజల వద్దకు వెళ్లామని.. ప్రస్తుతం తాము ప్రజల్లోనే ఉన్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రానున్న పార్లమెంట్ ఎన్నికలు తమ వందరోజుల పాలనకు రెఫరెండం అన్నారు. అలాగే కవిత విషయంలో మోడీ, కెసిఆర్ గ్రామాలు ఆడి రక్తి కట్టిస్తున్నారని విమర్శించారు. తమ ప్రభుత్వాన్ని టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే అని కూడా హెచ్చరించారు. ప్రజాపాలనకు వంద రోజులు పూర్తికానున్న నేపథ్యంలో మంత్రులతో కలిసి సీఎం రేవంత్ మీడియాతో మాట్లాడారు. గత పదేళ్ల పాలనలో వంద సంవత్సరాలకు సరిపడా కేసీఆర్ ప్రభుత్వం విధ్వంసం చేసింది. రాష్ట్రాన్ని పూర్తిగా అప్పుల ఊబిలోకి దింపిందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. గతంలో సీఎం దర్శనమే భాగ్యం -మిగతా 7 లో

# కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు

–బెయిల్ మంజూరు చేసిన రౌస్ అవెన్యూకోర్టు



2 లో

# దేశంలో మోగిన ఎన్నికల నగారా

(మొదటి తరువాయి)

నిర్వహించనున్నారు. రెండో దశ ఎన్నికల పోలింగ్ ఏప్రిల్ 26న, మూడో దశ ఎన్నిలక పోలింగ్ మే 7న, నాలుగో దశ ఎన్నికల పోలింగ్ మే 13న, ఐదో దశ ఎన్నికల పోలింగ్ మే 20న, ఆరోదశ ఎన్నికల పోలింగ్ మే 25న, ఏడోదశ ఎన్నికల పోలింగ్ జూన్ 1న జరుగనున్నాయి. జూన్ 4న లోక్‌సభ ఎన్నికలతోపాటే వివిధ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను వెల్లడించనున్నారు. ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకే దశలో, ఒడిశాకు రెండు దశల్లో ఎన్నికలు జరుగనున్నాయి. అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల అసెంబ్లీలకు లోక్‌సభ తొలి దశ ఎన్నికలతోపాటు ఏప్రిల్ 19న పోలింగ్ జరగనుంది. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీకి కూడా లోక్‌సభ నాలుగో దశ ఎన్నికలతోపాటు మే 13న ఒకే దశలో పోలింగ్ నిర్వహించనున్నారు. ఒడిశా రాష్ట్ర అసెంబ్లీకి లోక్‌సభ నాలుగు, ఐదు, ఆరు, ఏడు దశల ఎన్నికలతోపాటు నాలుగు దశల్లో మే 13న, మే20న, మే 25, జూన్ 1న పోలింగ్ జరుగనుంది. ఇక కేవలం లోక్‌సభ ఎన్నికల పోలింగ్ విషయానికి వస్తే.. అరుణాచల్ ప్రదేశ్, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, చండీఘర్, డామన్ డయ్యూ, ఢిల్లీ, గోవా, గుజరాత్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, కేరళ, లక్షద్వీప్, లడఖ్, మిజోరం, మేఘలాయ, నాగలాండ్, పుదుచ్చేరి, సిక్కిం, తమిళనాడు, పంజాబ్, తెలంగాణ, ఉత్తరాఖండ్లలో సింగిల్ ఫేజ్‌లో పోలింగ్ నిర్వహించనున్నారు. అదేవిధంగా కర్ణాటక, రాజస్థాన్, త్రిపుర, మణిపూర్‌లలో రెండు దశల్లో.. ఛత్తీస్‌గఢ్, అసోం రాష్ట్రాల్లో మూడు దశల్లో.. ఒడిశా, మధ్యప్రదేశ్, జార్ఖండ్‌లలో ఐదు దశల్లో.. మహారాష్ట్ర, జమ్ముకశ్మీర్‌లలో ఆరు దశల్లో, ఉత్తరప్రదేశ్, బీహార్, వెస్ట్ బెంగాల్లో ఏడు దశల్లో పోలింగ్ నిర్వహించనున్నారు. సార్వత్రిక ఎన్నికలతోపాటే తెలంగాణ సహా వివిధ రాష్ట్రాల్లో మొత్తం 26 అసెంబ్లీ స్థానాలకు ఉప ఎన్నికలు నిర్వహిస్తున్నట్లు సీఈసీ రాజీవ్‌కుమార్ చెప్పారు. తెలంగాణ లో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడంతో అసెంబ్లీ స్థానం ఖాళీ అయ్యింది. మొత్తం 543 లోక్‌సభ స్థానాల్లో 412 జనరల్ స్థానాలు కాగా, 84 ఎస్సీ రిజర్వ్‌డ్, 47 ఎస్టీ రిజర్వ్‌డ్ స్థానాలు ఉన్నాయని ఆయన చెప్పారు.కాగా, ఈ సాధారణ ఎన్నికల్లో మొత్తం 97 కోట్ల మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోబోతున్నారని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ చెప్పారు. అందులో కోటీ 82 లక్షల మంది కొత్త ఓటర్లు ఉన్నారని అన్నారు. లోక్‌సభ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 12 లక్షల పోలింగ్ స్టేషన్‌లను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 55 లక్షల ఈవీఎంలను సిద్ధం చేసినట్లు వెల్లడించారు. ఎన్నికల విధుల్లో మొత్తం 1.5 కోట్ల మంది ఉద్యోగులు పాలుపంచుకోనున్నారని చెప్పారు. ఇకపోతే ప్రస్తుతం ఉన్న 17వ లోక్‌సభ కాలపరిమితి వచ్చే జూన్ 16వ తేదీతో ముగియనుంది. దాంతో కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ ఎన్నికలతో పాటు ఏపీ, ఒడిశా, అరుణాచల్ ప్రదేశ్, సిక్కిం రాష్ట్రాల ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. దాంతో దేశ వ్యాప్తంగా ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందని సీఈసీ స్పష్టం చేశారు. జమ్ముకశ్మీర్‌లో ఇంకా ఎన్నికలు జరగాల్సి ఉందని తెలిపారు. దేశ వ్యాప్తంగా మొత్తం 7 దశలలో ఎన్నికలు జరగనుండగా.. ఏపీలో 4వ దశలో అసెంబ్లీకి, లోక్‌సభకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించ నున్నారు. ఏప్రిల్ 18న ఏపీ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయనున్నామని ఈసీ స్పష్టం చేసింది. అదే రోజు నుంచి నామినేషన్లు స్వీకరించనున్నారు. ఏప్రిల్ 25వ తేదీ వరకు నామినేషన్లు దాఖలు చేసుకునే అవకాశం ఉంటుంది. 26వ తేదీన నామినేషన్ల పరిశీలించనున్నారు. అభ్యర్థులు నామినేషన్లు ఉపసంహరణకు ఏప్రిల్ 29 వరకు ఛాన్స్ ఇచ్చారు. మే 13న ఎన్నికలు నిర్వహించి, జూన్ 4వ తేదీన ఓట్లు లెక్కించి ఫలితాలు ప్రకటిస్తారు. దాదాపు 12 రాష్ట్రాల్లో పురుషుల కన్నా మహిళా ఓటర్ల సంఖ్యే అధికం. దాదాపు కోటిన్నర మంది అధికారులు ఎన్నికల ప్రక్రియలో భాగం కానున్నారు. ఎన్నికల నిర్వహణ కోసం 55 లక్షల ఈవీఎమ్‌లు, 4 లక్షల వాహనాలు సిద్ధం చేస్తామని సీఈసీ రాజీవ్ కుమార్ స్పష్టం చేశారు. 85 ఏళ్లకు పైబడిన వృద్ధులు, 40 శాతం కన్నా ఎక్కువ వైకల్యం ఉన్నవారికి ఇంటినుంచే ఓటు అవకాశం కల్పించారు.

దేశ వ్యాప్తంగా పురుష ఓటర్లు 49.7 కోట్లు ఉండగా, మహిళా ఓటర్లు 47.1 కోట్లు ఉన్నారు. 88.4 లక్షల మంది దివ్యాంగ ఓటర్లు ఉండా, 1.85 కోట్ల మంది తొలిసారి ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. ప్రతి 1,000 మంది పురుషులకు 948 మంది మహిళా ఓటర్లు ఉన్నారు. మొత్తం ఓటర్లలో 48 వేల మంది ట్రాన్స్ జెండర్లు ఉన్నారు.




## బీఎస్పీకి ఆర్ ఎస్ పి రాజీనామా



(మొదటి తరువాయి)

అవకాశం లేకుండాపోయిందని పేర్కొన్నారు. భారాస-బీఎస్పీ పొత్తు ఒప్పందంలో భాగంగా ఆయన నాగర్ కర్నూలు నుంచి పోటీ చేస్తారని ప్రకటించారు. అయితే అనూహ్యంగా బిఎస్పీని వీడడం సంచలనం కలిగించింది. ఎన్ని ఒడుదొడుకులు వచ్చినా ముందుకు సాగాల్సిందే. ఇదే నేను నమ్మిన నిజమైన ధర్మం. మా పొత్తు గురించి వార్త బయటకు వచ్చిన వెంటనే భాజపా దాన్ని భగ్నం చేయాలని విశ్వప్రయత్నాలు చేస్తోంది. ఈ కుట్రలకు భయపడి నేను నమ్ముకున్న విలువలకు తిలోదకాలు ఇవ్వలేను. నా ప్రస్థానాన్ని ఆపలేను. చివరి వరకు బహుజనవాదాన్ని నా గుండెల్లో పదిలంగా దాచుకుంటా అని ప్రవీణ్ కుమార్ తన పోస్ట్‌లో రాసుకొచ్చారు. తెలంగాణలో భవిష్యత్ కార్యాచరణపై నిర్ణయం తీసుకోవాల్సిన బాధ్యత ఇక బీఎస్పీదే అన్నారు. బీఎస్పీకి రాజీనామా చేసిన తరువాత ఆర్.ఎస్ ప్రవీణ్ కుమార్.. భారాస అధినేత కేసీఆర్‌తో సమావేశమయ్యారు. తన రాజకీయ భవిష్యత్‌పై నిర్ణయం ప్రకటించే అవకాశముంది. బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తులో భాగంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలలోని నాగర్‌ర్నూల్‌తో పాటు హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల నుంచి బీఎస్పీ పోటీ చేస్తుందని ఆ పార్టీ తెలంగాణ చీఫ్‌గా ప్రవీణకుమార్ ప్రకటించారు. నాగర్‌కర్నూల్ స్థానం నుంచి స్వయంగా ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఎన్నికలో బరిలో దిగనున్నారని బీఎస్పీ ప్రకటించింది. ఇక హైదరాబాద్ స్థానం నుంచి ఎవరు పోటీ చేయాలన్నదానిపై బీఎస్పీ నిర్ణయం తీసుకోవాల్సి ఉందని పేర్కొంది. ఇలాంటి తరుణంలో ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ బీఎస్పీకి రాజీనామా చేయటం పార్టీకి పెద్ద షాక్ అని పార్టీ శ్రేణుల్లో చర్చ జరుగుతోంది.

## ఏడు రోజులు కవిత కస్టడీ

(మొదటి తరువాయి)

ఈ నెల 23న మధ్యాహ్నం కోర్టులో హాజరుపరుచాలని ఈడీని ఆదేశించింది. ప్రతిరోజు లాయర్లను కలిసేలా వీలు కల్పించింది. అదే సమయంలో ఇంటి నుంచి ఆహారం తెప్పించుకునేందుకు కవితకు అవకాశం ఇచ్చింది. ఈ నెల 23వరకు కస్టడీ విధిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. లిక్కర్ స్కాంలో మనీ లాండరింగ్ ఆరోపణలను ఎమ్మెల్సీ కవిత ఎదుర్కొంటున్నారు. దీని మీద చాలా కాలంగా ఈడీ విచారణ జరుపుతూ ఉంది. ఈ కేసులో కవిత కీలకంగా ఉన్నారు. సౌత్ లాబీ పేరుతో లిక్కర్ స్కాంలో కీలకంగా వ్యవహరిం చారు. ఆప్ పార్టీకి వంద కోట్లు ఇవ్వడంలో కవిత కీలకపాత్ర ధారిగా గుర్తించింది. కవితకు బినామీగా రామచంద్ర పిళ్ళై ఉన్నారు. అతని ద్వారా కవిత మొత్తం వ్యవహారం నడిపించారు. ఎంపీ మాగుంట ద్వారా రూ. 30 కోట్లను కవిత ఢిల్లీకి చేర్చారని.... రూ. 30 కోట్లను అభిషేక్ బోయినపల్లి ఢిల్లీకి తీసుకెళ్లాడని ఈడీ పేర్కొంది. అప్‌కు 100 కోట్లు ఇవ్వడంతో కవిత కీలక పాత్ర వహించారని ఈడీపేర్కొంది. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితకు బిగ్ షాక్ తగిలింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో అరెస్టయిన కవితను రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ హాజరుపరిచింది. కస్టడీ ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరగా.. 7 రోజుల పాటు కస్టడీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. దీంతో కవిత ఈ నెల 23 వరకు ఈడీ కస్టడీలోనే ఉండనున్నారు. కనీసం 10 రోజులు కస్టడీకి ఇవ్వాలని ఈడీ అధికారులు కోర్టును కోరారు. అయితే.. వారం రోజుల కస్టడీకి మాత్రమే జస్టిస్ నాగపాల్ అనుమతించడం జరిగింది. కాగా.. శుక్రవారం నాడు కవిత ఇంటిపై ఐటీ, ఈడీ జాయింట్ సోదాలు నిర్వహించిన అనంతరం.. కవితను అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించిన సంగతి తెలిసిందే. శనివారం ఉదయం వైద్య పరీక్షల నిమిత్తం రౌస్ అవెన్యూ కోర్టులో ఈడీ అధికారులు హాజరుపరిచారు. కస్టడీ ఇవ్వాలని ఈడీ కోరగా పైవిధంగా కోర్టు తీర్పును వెలువరించింది. ఇదిలా ఉంటే.. తనపై చర్యలు తీసుకో వద్దన్న కవిత పిటిషన్ సుప్రీంకోర్టులో మంగళవారం నాడు విచారణకు రానుంది. దీంతో అత్యున్నత న్యాయస్థానంలో ఎలాంటి తీర్పు వస్తుందనే దానిపైనా సర్వత్రా ఆసక్తి నెలకొంది. మరోవైపు.. ఇప్పటికే పలుమార్లు కవితను విచారించిన ఈడీ అధికారులు.. ఈ కస్టడీలో ఏమేం అడగబోతున్నారు..? ఎలాంటి సమాచారం రాబడుతారు..? అని బీఆర్ఎస్‌లో ఒకింత టెన్షన్ మొదలైంది. కస్టడీ తర్వాత ఏం జరగ బోతోంది..? అంటూ బీఆర్ఎస్ నేతలు ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం కవిత సోదరుడు కేటీఆర్ ఢిల్లీలోనే ఉన్నారు. న్యాయ నిపుణులతో చర్చించి.. దీనిపై ఎలా ముందుకెళ్లాలని సమాలోచనలు చేస్తున్నట్లుగా తెలుస్తోంది.

# కేంద్రం నిధులతోనే తెలంగాణ అభివృద్ధి

(మొదటి తరువాయి)

ఆకాంక్షలను నేరవేరుస్తాం. మీ అభివృద్ధి కోసం నేను రాత్రి, పగలూ పనిచేస్తాను. నిన్న మల్కాజిగిరిలో ప్రజలు వీధుల్లో బారులు తీరి మద్దతు తెలిపారు. మా పార్టీ ఎంపీలను భారీ సంఖ్యలో గెలిపిస్తే అప్పుడు కాంగ్రెస్ ఆటలు సాగవన్నారు. కాంగ్రెస్ ఆ పార్టీ 'గరీబీ హఠావో' అని దశాబ్దాల క్రితమే నినాదం ఇచ్చింది. కానీ పేదరికం పోయిందా? కాంగ్రెస్ పాలన అంతా మోసం, దోపిడీ మాత్రమే. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగానే చూసింది. భాజపాకు పూర్తి మెజారిటీ ఇచ్చిన తర్వాతే దేశంలో మార్పు మొదలైందిని మోడీ గుర్తు చేశారు. . మార్పునకు గ్యారంటీ.. మోదీ గ్యారంటీ మాత్రమే. నేను నా కోసం.. ఒక్కరోజు కూడా వినియోగించుకోలేదు. రేయింబవళ్లు 140 కోట్ల ప్రజల కోసమే పని చేస్తున్నాను. ఆర్టికల్ 370, అయోధ్య రామాలయం నిర్మాణం ఇందుకు కొన్ని ఉదాహరణలు అని మోదీ తెలిపారు. తెలంగాణలో ప్రజల కోసం కోటి బ్యాంకు ఖాతాలు తెరిచాం. కోటిన్నర మందికి బీమా కల్పించాం. 67 లక్షల మందికి ముద్రా రుణాలు అందించాం. 80 లక్షల మంది ఆయుష్మాన్ పథకం కింద లబ్ది పొందారు. భాజపా పాలనలో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, రైతులకే ఎక్కువ మేలు జరిగిందని మోడీ గుర్తు చేశారు. కాంగ్రెస్ సామాజిక న్యాయం పేరుతో రాజకీయంగా పబ్బం గడుపుతోంది. గిరిజన మహిళ ద్రౌపదీ ముర్మును రాష్ట్రపతి ఎన్నికల్లో ఓడించేందుకు ఆ పార్టీ ప్రయత్నించింది. యాదాద్రిలో చిన్నపీట వేసి ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కూడా అవమానించింది. దళిత బంధు పేరిట కేసీఆర్ మోసం చేశారు. దళితుడినే తెలంగాణకు తొలి సీఎం చేస్తామని మాట తప్పారు. కొత్త రాజ్యాంగం అవసరమంటూ అంబేద్కర్‌ను అవమానించారు అని మోదీ విమర్శించారు. తెలంగాణను మన దేశంలో 'గేట్‌వే ఆఫ్ సౌత్'గా పిలుస్తారని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. కానీ అలాంటి రాష్ట్రాన్ని దశాబ్దాలుగా అబద్దాలు, దోపిడీల పేరుతో కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు దోచుకున్నాయని ఆరోపించారు. కాంగ్రెస్ తెలంగాణను ఎప్పటికీ అభివృద్ధి చేయలేదని ప్రధాని మోదీ ఈ సందర్భంగా అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలన నినాదాన్ని కాంగ్రెస్ దశాబ్దాలుగా ఇచ్చింది కానీ పేదల జీవితాల్లో ఏమైనా మార్పు వచ్చిందా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీలను ఓటు బ్యాంకుగా ఉపయోగించుకుంది కానీ, ఈ ప్రజల పరిస్థితులు బాగుపడ్డాయా అని అడిగారు. మోదీకి పూర్తి మెజారిటీ ఇచ్చి సేవ చేసే అవకాశం ఇచ్చినప్పుడే దేశంలో మార్పు వచ్చిందని ఈ సందర్భంగా ప్రధాని పేర్కొన్నారు. బీజేపీ మెజారిటీ సీట్లు గెలిస్తే కాంగ్రెస్ కు వణుకువస్తుందని విమర్శించారు. రెండు పార్టీలు తెలంగాణను ధ్వంసం చేశాయని ఆరోపించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండూ ఒకటే అని కాంగ్రెస్ పార్టీ 2జీ స్కాం చేస్తే పాల్పడితే బీఆర్ఎస్ ఇరిగేషన్, భూ దందాలు చేసిందన్నారు. తెలంగాణలోను కమలం వికసించాలని మోదీ కోరారు. 10 ఏళ్లలో 25 కోట్ల మంది పేదరికం నుంచి బయటపడ్డారని చెప్పారు. తమ పార్టీ ప్రకటించిన అభ్యర్థులను గెలిపించాలని ప్రజలను కోరారు. కార్యక్రమంలో డికె అరుణ, కిషన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. అభ్యర్థులను ప్రజలకు పరిచయం చేశారు.



# వైఎస్సార్ సంకల్పాన్ని నిలబెట్టేవారే వారసులు

**తరంగాలు-విశాఖపట్టణం:** వైఎస్సార్ సంకల్పాన్ని నిలబెట్టేవాళ్లు ఆయనకు నిజమైన వారసులని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైఎస్సార్ ఆశయాలు మరిచిపోయిన వాళ్లు వారసులు కాదన్నారు. విశాఖ ఉక్కు, ఆంధ్రుల హక్కు అనే పేరుతో వైజాగ్‌లో కాంగ్రెస్ నిర్వహించిన సభలో రేవంత్ పాల్గొన్నారు. పదేళ్లు పూర్తవుతున్న ఏపీకి రాజధాని లేదని..పోలవరం పూర్తికాలేదన్నారు. ప్రశ్నించే వాడే లేదు కాబట్టే మోదీ ఏపీని పట్టించుకోలేదని ఆరోపించారు. ఏపీకి ఇప్పుడు కావాల్సింది పాలించే నాయకులు కాదని ప్రశ్నించే గొంతుకలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. కానీ ఇక్కడి నాయకులు ఏపీ ఆత్మగౌరవాన్ని ఢిల్లీలో తాకట్టుపెట్టారని ఆరోపించారు. ఢిల్లీని డిమాండ్ చేసి కావాల్సింది సాధించే నాయకత్వం ఇప్పుడు లేదన్నారు. బీజేపీ అంటేనే బాబు, జగన్, పవన్ అని విమర్శించారు. షర్మిల నాయకత్వంలో ఎపిలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేస్తేనే న్ఆయయం జరుగుతుందని, అందుకు ప్రజలంతా సహకరించాలని అన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ లేదన్న వారికి ప్రజలు అవకాశం ఇచ్చి, తామేంటో రుజువు చేశారని, ఇక్కడా ప్రజలు కాంగ్రెస్‌కు అండగా నలిచి ఎపిని కాపాడుకోవాలన్నారు. జగన్, బాబు ఎవరూ గెలిచినా మోదీకి బానిసలేనన్నారు. మోదీని ఎదిరించి శక్తి వీరికి లేదన్నారు. ఏనాడూ వైఎస్సార్ బీజేపీ అంటకాగలేదన్నారు. వైఎస్సార్ నిజమైన వారసురాలు షర్మిల అని చెప్పుకోచ్చారు. వైఎస్ షర్మిలకు పక్క రాష్ట్రం సీఎంగా తాను అండగా ఉంటానన్నారు. వైఎస్సార్ ఆశయాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు ఆయన వారసులు ఎలా అవుతారని రేవంత్ రెడ్డి అన్నారు. విశాఖ గడ్డపై అదిరిపోయే స్పీచ్ ఇచ్చిన రేవంత్ రెడ్డి.. జగన్ పేరెత్తకుండానే ఆయనపై విమర్శల వర్షం కురిపించారు. విశాఖలో ఈ సభను చూస్తుంటే హైదరాబాద్‌లో సభ జరుగుతున్నట్టు ఉందని రేవంత్ రెడ్డి అన్నారు. ఏపీకి రాజధాని ఏది అంటే చెప్పలేని పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఏపీలో ప్రశ్నించే గొంతుకలు లేవని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. వైఎస్సార్ హయాంలో రైతులకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని ఆయన చెప్పారు. ఆరోగ్య శ్రీ తీసుకువచ్చి చాలా మంది పేదల ప్రాణాలు కాపాడరని పేర్కొన్నారు. పేద పిల్లల చదువు కోసం ఫీజు రీయింబర్స్‌మెంట్ తీసుకొచ్చారని గుర్తు చేశారు. అలాగే అన్ని ఆలోచించే షర్మిల ఏపీకి వచ్చారని చెప్పారు. వైఎస్సార్ చివరి కోరిక రాహుల్ గాంధీ ప్రధాని కావడం. విశాఖ ఉక్కును ఒక్క ఇంచు కూడా కదిలించలేరు. తెలుగు రాష్ట్రాల ఆస్తులను కొల్లగొట్టాలని చూస్తే అన్నదమ్ముళ్లలాగా కలిసి పోరాడుతాం. మనమంతా తెలుగు వాళ్లం.. మనమంతా అన్నదమ్ముళ్లం. పదేళ్లు గడుస్తున్నా పోలవరం పూర్తి కాలేదు. వైఎస్సార్ ఆశయాలకు వ్యతిరేకంగా మాట్లాడేవారు ఆయన వారసులు ఎలా అవుతారని ప్రశ్నించారు. ఏపీ బాగుపడాలంటే ప్రశ్నించే గొంతు కావాలి. మిగతా పార్టీల నాయకులు ఎవరు ప్రశ్నించలేరు. షర్మిలకు

ఆ సత్తా ఉంది. ప్రశ్నించి మీ సమస్యలు తీరుస్తుంది. షర్మిలమ్మను నమ్మి చట్ట సభల్లో కాంగ్రెస్‌ను గెలిపించండి. విశాఖ స్టీల్ ప్లాంటును షర్మిలమ్మ ఇంచు కూడా కదలనివ్వదు. మీరు కాంగ్రెస్ నాయకత్వాన్ని గెలిపించండి. షర్మిలమ్మ ముఖ్యమంత్రి అయ్యాక మీ సమస్యలన్నీ తీరుస్తుంది. తెలంగాణ ఉప ఎన్నికల్లో మా పార్టీకి 3,200 ఓట్లు మాత్రమే వచ్చినప్పుడు కాంగ్రెస్ పని అయిపోయిందన్నారు. కానీ ఆ తర్వాత ఢిల్లోనీ మోదీని, తెలంగాణలోని కేడీని ఓడించి అధికారంలోకి వచ్చాం. 5 ఎమ్మెల్యే సీట్ల నుంచి 65 సీట్లు గెలిచాం. ఇప్పుడు ఏపీలో కూడా కాంగ్రెస్ ఎక్కడ ఉంది అని అంటున్నారు. కానీ ఇక్కడికి వచ్చిన మిమ్మల్ని చూస్తుంటే ఏపీలోనూ కాంగ్రెస్ గెలిచి, షర్మిలమ్మ ముఖ్యమంత్రి కావడం ఖాయం అనిపిస్తుంది‘ అని అన్నారు. ఈ సభలో కెవిపి రామచంద్రరావు, పళ్లంరాజు, రఘువీరారెడ్డి, గిడుగు రుద్రరాజు తదితరులు పాల్గొన్నారు.



## కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు

**తరంగాలు న్యూఢిల్లీ :** ఢిల్లీ మద్యం కేసులో ఢిల్లీ సిఎం అరవింద్ కేజ్రీవాల్ కు బెయిల్ మంజూరు అయింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ సమన్ల కేసులో ముఖ్యమంత్రి కేజ్రీవాల్ శనివారం దేశ రాజధానిలోని కోర్టుకు హాజరయ్యారు. నగరంలోని రౌస్ అవెన్యూ కోర్టు అతనికి బెయిల్ మంజూరు చేసింది. రూ. లక్ష పూచీకత్తు, రూ. 15 వేల బాండ్ సమర్పించాలని కోర్టు ఆదేశించింది. ఈ కేసుకు సంబంధించి కేజ్రీవాల్ కోర్టుకు హాజరుకావడం ఇదే తొలిసారి. చివరి విచారణలో, అతను వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కోర్టుకు హాజరయ్యారు. ఢిల్లీ ఎక్సైజ్ పాలసీ కేసులో విచారణలో పాల్గొనాలని తమ సమన్లను ధిక్కరించినందుకు కేజ్రీవాల్‌పై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ రెండు ఫిర్యాదులు దాఖలు చేసింది. మద్యం కుంభకోణం కేసులో దిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్ శనివారం కోర్టు ముందు హాజరయ్యారు. ఈ కేసులో ఆయనకు బెయిల్ లభించింది. రూ.15000 బాండ్, రూ.లక్ష పూచీకత్తుతో న్యాయస్థానం దీన్ని మంజూరు చేసింది. అనంతరం న్యాయమూర్తి అనుమతితో కోర్టు నుంచి కేజ్రీవాల్ వెళ్లిపోయారు.మద్యం కుంభకోణం కేసులో విచారణ నిమిత్తం కేజ్రీవాల్‌కు ఇప్పటి వరకు ఎనిమిదిసార్లు ఈడీ సమన్లు పంపిన విషయం తెలిసిందే. వాటిని ఆయన తిరస్కరించారు. ఈ క్రమంలోనే గత నెల ఈడీ కోర్టులో ఫిర్యాదు చేసింది. దీనిపై అప్పుడు విచారణ జరిపిన న్యాయస్థానం.. ఫిబ్రవరి 17న కోర్టుకు రావాలని ఆదేశించింది. ఆ సమయంలో అసెంబ్లీలో విశ్వాస పరీక్ష ఉన్నందున వర్చువల్‌గా హాజరైన సీఎం.. తదుపరి విచారణకు వ్యక్తిగతంగా హాజరవుతానని అభ్యర్థించారు. ఇందుకు అంగీకరించిన న్యాయస్థానం విచారణను వాయిదా వేసింది.ఈ అంశం కోర్టులో పెండింగ్‌లో ఉండగానే ఈడీ ఆయనకు మరిన్ని సమన్లు జారీ చేసింది. చివరిసారిగా మార్చి 4న విచారణకు రావాలని పిలవగా.. సీఎం గైర్హాజరయ్యారు. అయితే, విచారణను ఎదుర్కొనేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఈడీకి సమాధానం పంపారు. మార్చి 12 తర్వాత వర్చువల్‌గా హాజరవుతానని షరతు విధించారు. దీంతో ఈడీ మరోసారి కోర్టును ఆశ్రయించగా.. మార్చి 16వ తేదీన తప్పనిసరిగా తమ ఎదుట హాజరుకావాలని కోర్టు ఆదేశించింది. దానిలో భాగంగానే ఈ రోజు ఆయన న్యాయస్థానానికి వచ్చారు. కేజ్రీవాల్‌పై మోపిన అభియోగాలు బెయిల్ పొందడానికి అవకాశం ఉన్న సెక్షన్లని న్యాయమూర్తి పేర్కొన్నారు.

## దశ దిన ఖర్మలకు ఆర్థిక సహాయం అందజేసిన రెడ్డీస్ సంక్షేమ సమాఖ్య



పినపాక/తరంగాలు

మణుగూరు మండలం రాజుపేట గ్రామానికి చెందిన గోగిరెడ్డి లక్ష్మమ్మ ఇటీవల అనారోగ్యంతో అకాల మరణం చెందారు,వారి దశదిన కర్మల నిమిత్తం వారి కుమారుడు గోగిరెడ్డి నర్సిరెడ్డి కి రెడ్డి సంక్షేమ సమాఖ్య మణుగూరు వారి ఆధ్వర్యంలో ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం మరియు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమం లో రెడ్డి సంక్షేమ సంఘం అధ్యక్షులు నాసిరెడ్డి విజయ భాస్కర్ రెడ్డి ,గుర్రం వెంకట్ రెడ్డి ,ఆలేటి అశోక్ రెడ్డి ,గాయం అవినాష్ రెడ్డి,దేవిరెడ్డి అదిరెడ్డి పాల్గొన్నారు.

## రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు తొలగిస్తున్న పంచాయతీ అధికారులు

**– ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున రాజకీయ ఫ్లెక్సీలను స్వచ్ఛందంగా తొలగించండి**

**– పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు**






పినపాక/తరంగాలు పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో పినపాక నియోజకవర్గం పినపాక మండలంలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలు ఎంపీవో వెంకటేశ్వరరావు స్వయంగా తొలగిస్తున్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ పినపాక మండలంలోని 23 గ్రామ పంచాయతీల పరిధిలో రాజకీయ నాయకుల ఫ్లెక్సీలను వెంటనే తొలగించాలని ఆదేశించారు . ఫ్లెక్సీలు స్వచ్ఛందంగా తోలిగించి సహకరించాలని కోరారు. ఎన్నికల కోడ్ నియమ నిబంధనలు పాటించాలన్నారు . లేకపోతే చట్టపరమైన చర్యలు తప్పమన్నారు . ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జక్కుల అశోక్, కృష్ణమూర్తి, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నేతలను వరించిన కార్పొరేషన్ పదవులు



తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

కార్పొరేషన్ పదవులు కాంగ్రెస్ నేతలను ఈ సందర్భంగా స్టేట్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా మువ్వా విజయ్ బాబును నియమించారు.వేర్ హౌజింగ్ కార్పొరేషన్ చైర్మన్ గా రాయల నాగేశ్వర్ రావ్ గడిచిన అసెంబ్లీ ఎన్నికల్లో పొంగులేటికి అన్నీ తానై మువ్వా విజయ్ బాబు వ్యవహరించారు. పొంగులేటి కోసం తన అభ్యర్థిత్వాన్ని వదులుకున్న రాయల నాగేశ్వరరావ్ లోక్ సభ ఎన్నికల వేల నామినేటెడ్ పదవుల భర్తీతో మరింత దూకుడుగా కదనరంగంలోకి కాంగ్రెస్ శ్రేణులు ముందుకు సాగిపోయారు. ఈ నేపథ్యంలో ప్రతి ఒక్కరికి న్యాయం చేయాలని ఆలోచ కాంగ్రెస్ పార్టీకి రావటం సంతృప్తిగా ఉందన్నారు..

# ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ ముమ్మాటికీ రాజకీయ కుట్రే

**-ఎమ్మెల్సీ కవిత అరెస్టు నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనలు**



పినపాక/తరంగాలు

బీఆర్ఎస్ నేత, శాసనమండలి సభ్యురాలు కల్వకుంట్ల కవిత అరెస్ట్ కక్ష సాధింపు చర్య అని పినపాక ఎంపీపీ గుమ్మడి గాంధీ అన్నారు. శనివారం పినపాక మాజీ శాసనసభ్యులు, టిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు పినపాక మండలం ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ లో బిఆర్ఎస్ నాయకులు నిరసన తెలియజేశారు. బీఆర్ఎస్ ప్రతినిధులు, నాయకులు ,కార్యకర్తలు ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్ రహదారి పైన బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వం, ప్రధాని మోదీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. మోదీ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ అధికారులు అరెస్టు చేయడం ముమ్మాటికీ రాజకీయ కుట్రలో భాగమేనని ఆత్మ కమిటీ చైర్మన్ భద్రయ్య, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘు చైర్మన్ రవి శేఖర్ వర్మ ఆరోపించారు. సుప్రీం కోర్టులో కేసు విచారణలో ఉండగా ఒక మహిళ హక్కులను కాలరాసి రాత్రిపూట అరెస్టు చేయడం కేంద్రంలోని బీజేపీ చేసే రాజకీయాలకు పరాకాష్ట అని బీఆర్ఎస్ జిల్లా నాయకులు భవాని శంకర్ మండిపడ్డారు. దేశంలో ఎక్కడ ఎన్నికలు ఉన్నా ప్రచారానికి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ వెళ్లే ముందు వారి ఆధీనంలో ఉన్నఈడీ, సీబీఐ అక్కడ ప్రత్యక్షమవుతాయని అన్నారు. నేడు చీకటి రోజు అని కడిగిన ముత్యంలా ఎమ్మెల్సీ కవిత బయటకు వస్తారని, ప్రజాస్వామ్యం గెలుస్తుందని రైతు సమన్వయ సంఘం అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కొండేరు రాము, సుధాకర్ రెడ్డి, పోలిశెట్టి సత్తిబాబు,కిషోర్,కామేష్, తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు హర్షణీయం

**– సీఎం రేవంత్ రెడ్డి, జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం..**




తరంగాలు/జనగామ జిల్లా ప్రతినిధి

:జనగామ జిల్లా కేంద్రంలో జనగామ పోపా అధికార ప్రతినిధి పిట్టల సతీష్ ఆధ్వర్యంలో పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను సీఎం రేవంత్ రెడ్డి , జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్మూరి ప్రతాప్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం అధ్యక్షులు వేముల బాలరాజు, జనగామ పోపా అధ్యక్షులు దోర్నాల వెంకటేశ్వర్లు, జనగామ జిల్లా పద్మశాలి సెల్ అధ్యక్షులు సామల పరమేశ్వర్ పాల్గొని మాట్లాడుతూ మొదటిసారిగా పద్మశాలిల అభివృద్ధికై పద్మశాలి కార్పోరేషన్ ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి,కాంగ్రెస్ ప్రభుత్వానికి, హర్షం వ్యక్తం చేస్తూ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ గవర్నమెంట్ వచ్చిన తర్వాత 90 రోజుల్లోనే మా పద్మశాలీలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి మా జీవితాల్లో వెలుగులు నింపడం కోసం,మా జీవితాల్లో మార్పు కోసం, మా పద్మశాలిలు ఎదుగుదల కోసం మాయొక్క ఆర్థిక ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని మాకు పద్మశాలి కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకు కృతజ్ఞతలు తెలియజేస్తూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి కి జీవితాంతం రుణపడి ఉంటామని జనగామ జిల్లా పద్మశాలి కుటుంబ సభ్యులందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జనగామ పోపా ఉపాధ్యక్షులు ఏల జనార్ధన్, కాముని శ్రీనివాస్ బాబు, దోర్నాల కుమార్, పోపా సహాయ కార్యదర్శి లు మదాసు ఎల్లయ్య , నల్ల ఆంజనేయులు, మాజీ పోపా అధ్యక్షులు భోగ రాం దయాకర్, మచ్చ బాల నర్సయ్య, గుమ్మడవెల్లి సత్యనారాయణ, బింగి యాదగిరి, కాముని శ్రీనివాస్,చింతకింది నరేష్, గాడిపెల్లి సక్కుబాయి, చింతకింది వేణు మాధవ్, కాముని రాము, భీమనాదం హరీష్, బిర్రు సిద్దులు, వంగ రామస్వామి చిలకమరి రాజమౌళి, గర్దస్ సోమేశ్వర్ చింతకింది శ్రీనివాస్ , డి జే అశోక్, అందే సరిత, వసంత, బిర్రు చంద్రకాంత్ , బిర్రు నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో పనిచేసే కార్మికులకు ఏకరూప దుస్తులు




తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ లో పనిచేసే కార్మికులకు ఏకరూప దుస్తులను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం పంపిణీ చేశారు. రూ. 55 లక్షల విలువ చేసే ఏకరూప దుస్తులను హమాలీ, దడవాయి, రెల్లాడు, స్వీపర్లు, చాటావాల మొదలగు కార్మిక సంఘాలకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రూ. 100 కోట్ల వ్యయంతో ఆధునిక మార్కెట్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు మంత్రి సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెటింగ్ అధికారులు, ఛాంబర్ ఆఫ్ కామర్స్ బాధ్యులు, ఎగుమతి, దిగుమతి శాఖల బాధ్యులు, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు

## కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉండేవారికి పార్టీలో ఆహ్వానం

**–జిల్లా ఉపాధ్యక్షులు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్**

**– ఇందిరమ్మ రాజ్యం ఇంటింటా సౌభాగ్యం.**



తరంగాలు /డోర్నకల్ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ మండలంలోని ముల్కలపల్లి గ్రామంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ వేరే పార్టీ నుంచి కాంగ్రెస్ పార్టీలో వచ్చే వారందరు కాంగ్రెస్ పార్టీ సిద్ధాంతాలు మరియు నియమ నిబంధనల కట్టుబడి ఉండాలి,గత దశాబ్ద కాలంగా కాంగ్రెస్ పార్టీ కోసం పని చేసిన వారికి మొదటి ప్రాధాన్యత ఉంటది. అదేవిధంగా నూతనంగా వచ్చే వారి స్థాయిని బట్టి వారికి ప్రాధాన్యత ఉంటుంది. రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో పాత,కొత్త అనే బేధాలు లేకుండా సమిష్టిగా పని చేసి పార్లమెంట్ పరదిలో ఉన్న అన్ని అసెంబ్లీ నియోజవర్గాల కంటే డోర్నకల్ నియోజకవర్గం నుంచి అత్యధిక మెజారిటీతో వచ్చే విధంగా అందరు కృషి చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అన్ని పార్లమెంట్ స్థానాలు కంటే మహబూబాబాద్ పార్లమెంట్ నియోజవర్గ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ ని అత్యధిక మెజారిటీతో విజయం సాధిస్తారు అని మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు డాక్టర్ బత్తుల శ్రీనివాస్ యాదవ్ ధీమా వ్యక్తం చేశారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలి

తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం :

బాల్య వివాహల నిర్మూలనకు పటిష్ట చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ వి.పి గౌతమ్ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మహిళా,శిశు, వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో బాల్య వివాహాల నిర్మూలన, బాలల సంక్షేమ సమితి,జిల్లా బాలల పరిరక్షణ విభాగం సంరక్షణలో ఉన్న శిశువుల వివరాలు,పిల్లల దత్తతపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శిశు వికలాంగుల వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా బాలల సంక్షేమ సమితి,బాలల పరిరక్షణగా విభాగం,చైల్డ్ హెల్ప్ లైన్ 1098 సభ్యులకు సమావేశం నిర్వహించారు. దీనిలో భాగంగా బాలల సంక్షేమ సమితి యందు హాజరైనటువంటి పిల్లలు ఎంతమంది బాల్యవివాహాల గురించి,ఎంతమంది అటువంటి కేసులు మన దృష్టికి రాగానే ఫైల్ చేసిన ఎఫ్ఐఆర్లు ఎన్ని? ఎటువంటి చర్యలు తీసుకున్నారు? అటువంటి పిల్లలు



గురించి అడిగి తెలుసుకున్నారు. బాల్యవివాహాలు ఎక్కువగా వస్తున్నటువంటి మండలాల మీద దృష్టి పెట్టాలన్నారు. చైల్డ్ హెల్ప్ లైన్ 1098 వచ్చినటు వంటి కాల్స్ సమాచారం పూర్తి వివరాలతో నమోదు చేసుకోవాలన్నారు. ప్రతి నెల ఫాలో అప్ చేయాలన్నారు. బాల్యవివాహాలు అయినట్లు గుర్తించితే వెంటనే ఎఫ్ఐఆర్ చేయాలన్నారు. బాల్య వివాహం జరిగిందని తెలిస్తే మండల తహసీల్దారుల చేత బైండవర్ చేయించి ఒక లక్ష వరకు ప్రభుత్వానికి కట్టించే విధంగా బైండ్వరు చేయించాలన్నారు. అది బ్రేక్ చేసిన వారి మీద చర్యలు తీసుకునే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. దత్తతకి దరఖాస్తు చేసుకోవాలనుకున్న దంపతులకు అవగాహన కల్పించి వారు దరఖాస్తు చేసుకునేలా వారికి వివరాలు తెలియజేయలన్నారు . దరఖాస్తు చేసుకున్న దంపతులు నిర్వహించే గృహ అధ్యయన రిపోర్ట్ సకాలంలో నిర్వహించాలనారు. దత్తతకి వచ్చిన పిల్లల రిపోర్టు కూడా సకాలంలో నిర్వహించాలి. ఆపరేషన్ స్మైల్ అండ్ ముస్కాన్లు రెస్క్యూ అయిన పిల్లల యొక్క ప్రస్తుత స్థితి గురించి అడిగి తెలుసు కున్నారు. ఈకార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి,డి.సి. పి.ఓ. విష్ణు వందన,చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు లక్ష్మయ్య, లింగయ్య,అనిత తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వార్షికోత్సవం సందర్భంగా జిపి సిబ్బందికి దుస్తుల పంపిణ




తరంగాలు/కేసముద్రం/

మండల ప్రజలకు అందరివాడుగా, ఆప్తుడుగా మృదుస్వభావం కలిగిన కాంగ్రెస్ మండల కార్యవర్గ సభ్యులు కనుకుల రాంబాబు – సుభద్ర వివాహ వార్షికోత్సవం సందర్భంగా శనివారం కుటుంబ సమేతంగా కేసముద్రం(వి) గ్రామ పంచాయతీ సిబ్బంది వల్లందాసు అనిల్, వల్లందాసు అశోక్, పందుల సన్నీ, కొమ్ము సంజీవ, మరిపెల్లి రోమన్, ఎన్నమాల జ్యోతి, సునీత, జమాండ్ల జయంత, కొమ్ము లింగమ్మ, గండమల్ల అలివేలు లకు దుస్తులు పంపిణీ చేశారు. అనంతరం జి పి సిబ్బంది కేక్ కట్ చేసి, స్వీట్లు పంచి శాలువాతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేకల సురేష్,ఎన్నమాల మహేందర్, రడం రామచంద్రు, తౌనుపునూరి జగదీష్, కీర్తి రజిని, వెన్ను బిక్షపతి, వేల్పుల సునీల్, మేకల వెంకన్న, ఎస్కే పాషా,రాంబాబు కొడుకు లోకేష్, కూతురు వర్షిత తదితరులు పాల్గొన్నారు.

# చెప్పిన ప్రతి మాట ఇచ్చిన ప్రతి హామీ నిలబెట్టుకుంటాం

-రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి
-నేలకొండపల్లి మండలంలోని పలు గ్రామాల్లో పర్యటన
-అభివృద్ధి పనులకు శంకుస్థాపన



**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం జిల్లా :**
నేలకొండపల్లి : చెప్పిన ప్రతి మాట ఇచ్చిన ప్రతి హామీ కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. నేలకొండపల్లి మండలం చెన్నారంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన, కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. చెరువుమదారం గ్రామంలో సీసీ రోడ్లకు శంకుస్థాపన , కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. పైనంపల్లిలో ఓ వివాహ వేడుకకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో మంత్రి పొంగులేటి మాట్లాడారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోపే ఐదు గ్యారెంటీ లను అమలు చేశామన్నారు. ఎన్నికల కోడ్ ముగిశాక మరో హామీని కూడా నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాల్లోఎంపీపీ వజ్జ రమ్య, శాఖమూరి రమేష్, నెల్లూరి భద్రయ్య, తదితరు నాయకులు పాల్గొన్నారు.

# మహిళలు వ్యాపార పారిశ్రామిక రంగాల్లో ఎదగాలి

-ఇల్లంద మహిళలు స్త్రీ శక్తిని చాటాలి.
-వర్ధన్నపేట జెడ్పిటిసి మార్గం బిక్షపతి.





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట:**
ఇల్లంద మహిళలు సెర్ప్ సిబ్బంది సలహాలు సూచనల మేరకు వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక రంగాల్లో మరింత అభివృద్ధి సాధించి స్త్రీ శక్తిని దేశవ్యాప్తంగా చాటాలని వర్ధన్నపేట జెడ్పిటిసి మార్గం బిక్షపతి అన్నారు. శనివారం మండలంలోని ఇల్లంద గ్రామంలో గంగ, తుంగభద్ర గ్రామైక్య సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ముందుగా ఈనెల 14న డిఆర్డిఏ కార్యాలయంలో నిర్వహించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవలో డిఆర్డిఓ కౌసల్య దేవి చేతుల మీదుగా జిల్లా ఉత్తమ ఎంటర్ప్రెనేర్ గా అవార్డును స్వీకరించిన మోడ కవితకు పుష్పగుచ్ఛం అందించి శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా స్వీట్లు పంపిణీ చేసుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం జడ్పిటిసి మార్గం బిక్షపతి మాట్లాడుతూ...గతంలో ఇల్లంద మహిళ కొంగ రజితకు రాష్ట్రస్థాయిలో స్త్రీ శక్తి అవార్డు దక్కిందని అంతేకాకుండా ఇక్కడి మహిళలకు వరుస అవార్డులు రావడానికి సిసి కొమురయ్య ప్రత్యేక కృషి చేస్తున్నారని ఆయన సేవలను కొనియాడారు. మహిళలు ఆర్థికంగా సామాజికంగా అభివృద్ధి సాధించి వర్ధన్నపేట మండలాన్ని జిల్లా, రాష్ట్రస్థాయిలో తగిన గుర్తింపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ గోలి కొమురయ్య, మాజీ సర్పంచ్ తూళ్ళ కుమారస్వామి, పంచాయతీ కార్యదర్శి రామారావు, మాజీ చైర్మన్ చిలువేరు కుమారస్వామి, గంగ, తుంగభద్ర, కావేరి వివో ప్రతినిధులు బొంతల మౌనిక, స్వప్న, సుమలత, మాధవి ,వివో ఏలు ఆకుల స్రవంతి, రమ్య, కత్తి స్రవంతి, రెండు వివో ల స్వయం సహాయక సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# సెక్టార్ అధికారులు తమ విధుల బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలి

-జిల్లా కలెక్టర్ వి పి గౌతం




**తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం**
సెక్టార్ అధికారులు తమ విధులు, బాధ్యతల పట్ల పూర్తి అవగాహన కలిగివుండాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీస్ అధికారులకు ఏర్పాటుచేసిన శిక్షణా కార్యక్రమంలో కలెక్టర్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఎన్నికల సంఘ నియమ, నిబంధనలను తూ.చ. తప్పకుండా పాటించాలన్నారు. సెక్టార్ అధికారుల విధులు మూడు అంచెలుగా వుంటాయని, పోలింగ్ కు 72 గంటల ముందు, పోలింగ్ కు ఒక రోజు ముందు, పోలింగ్ రోజున విధులు కీలకమని అన్నారు. సెక్టార్ అధికారులు వల్నరబులిటి మ్యాపింగ్ చేయాలన్నారు. వల్నరబులిటి గ్రూప్స్, ఎవరు చేస్తున్నారు గుర్తించాలన్నారు. క్రిటికల్ పోలింగ్ కేంద్రాల గుర్తింపు చేయాలన్నారు. గడచిన ఎన్నికల్లో 10 శాతం కంటే తక్కువ పోలింగ్, 90 శాతం కంటే ఎక్కువ పోలింగ్ జరిగి, ఒకే అభ్యర్థికి 75 శాతం కంటే ఎక్కువ ఓట్లు పోలయిన పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ ప్రక్రియ ఆగిన కేంద్రాలు, ఏఎస్ డి జాబితా అసాధారణంగా ఉన్న పోలింగ్ కేంద్రాలు ఉంటే వాటిపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వల్నరబుల్, క్రిటికల్ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఓటర్లు స్వేచ్ఛగా, స్వతంత్రంగా ఓటుహక్కు వినియోగించుకొనేలా నమ్మకం కలిగించాలన్నారు. సెక్టార్ అధికారులు గత ఎన్నికల్లో పోలింగ్ శాతం, జెండర్ రేషియో చూసుకోవాలన్నారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌళిక సదుపాయాలు వుండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. గత రెండు ఎన్నికల్లో ఎంసిసి అతిక్రమణలపై దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికల సంఘం సూచనల మేరకు, ఒక సెక్టార్ అధికారికి గరిష్టంగా 12 పోలింగ్ కేంద్రాల కేటాయింపు ఉంటుందని, సెక్టార్ అధికారులు తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాల రూట్ మ్యాప్ పై పూర్తి అవగాహన కల్గి ఉండాలన్నారు. సి-విజిల్ యాప్ పై విస్తృత ప్రచారం కల్పించి, పెద్దఎత్తున యువత తో యాప్ డౌన్లోడ్ చేయించాలన్నారు. 1950 కాల్ సెంటర్ పై విస్తృత ప్రచారం చేయాలన్నారు. స్థానిక యువతతో సమావేశాలు ఏర్పాటుచేసి, వారికి అవగాహనతో పాటు చైతన్యం కల్పించాలన్నారు. ఇవిఎం ల రవాణా చాలా2జాగ్రత్తగా చేయాలన్నారు. ఇవిఎం ల రవాణాను జిపిఎస్ ఉన్న క్లోస్డ్ వాహనంలోను, ఎస్కార్ట్ తోపాటు చేపట్టాలన్నారు. సెక్టార్ అధికారులు హ్యాండ్ బుక్ ను పూర్తిగా చదివి అర్థం చేసుకోవాలని ఆయన అన్నారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా వెంటనే పై అధికారుల దృష్టికి తేవాలన్నారు. ఎన్నికల విధులు ఎంతో కీలకమైనవని, అప్రమత్తంగా వుంటూ, సమర్థవంతంగా నిర్వర్తించాలని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా సహాయ కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, శిక్షణా ఐపీఎస్ మౌనిక, అదనపు డిసిపి జి. ప్రసాద రావు, జిల్లా స్వీప్ నోడల్ అధికారి కె. శ్రీరామ్, ఆర్డీవోలు, ఏసీపీలు, సెక్టార్ అధికారులు, సెక్టార్ పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ కు మరో షాక్

-మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ రాజీనామా
-కేసీఆర్ పిలిచి మాట్లాడిన ఒప్పుకొని ఓరుగల్లు నేత



**వరంగల్.బ్యూరో (తరంగాలు )**
2023 ఎన్నికల్లో ఘోర ఓటమి చెంది, అధికారాన్ని కోల్పోయిన బీఆర్ఎస్ పార్టీకి దెబ్బ మీద దెబ్బలు తగులుతున్నాయి. పార్లమెంట్ ఎన్నికలు దగ్గర పడుతున్న కొద్ది ఆ పార్టీ నుంచి ఇతర పార్టీలలోకి వెళ్లే వారి సంఖ్య రోజు రోజుకు పెరిగిపోతుంది. ఇప్పటికే ఆ పార్టీకి చెందిన ఇద్దరు సిట్టింగ్ ఎంపీలు రాజీనామా చేసి బీజేపీలో చేరగా..తాజాగా వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా తన రాజీనామా లేఖను కేసీఆర్ కు పంపినట్లు తెలుస్తుంది కాగా మూడు రోజుల క్రితం ఆయన బీజేపీలో చేరేందుకు ప్రయత్నించగా బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అడ్డుకుని మాజీ సీఎం కేసీఆర్ వద్దకు తీసుకెళ్లి మాట్లాడించారు. దీంతో ఆయన మీడియాతో బీఆర్ఎస్ పార్టీలోనే ఉంటానని చెప్పుకొచ్చారు. కాతా శనివారం రాత్రి బీఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించడంతో ఒక్కసారిగా అంతా ఆశ్చర్యానికి గురయ్యారు. అలాగే ఆయన బీజేపీలో చేరడానికి లైన్ క్లియర్ అయినట్లు తెలుస్తుంది. దీంతో పాటుగా ఆయన పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ నుంచి వరంగల్ ఎంపీ గా పోటీ చేయనున్నట్లు సమాచారం

# వరంగల్ పశ్చిమలో కాంగ్రెస్ పార్టీకి పట్టం కడుతున్న ప్రజలు

-బిఆర్ఎస్, బిజేపి పార్టీల పై అసహనంతో పార్టీల నుండి భారిగా చేరికలు
-ఎం.ఎల్.ఏ. వినయ్ భాస్కర్ పై అసహనం వ్యక్తం చేస్తున్న నియోజకవర్గ ప్రజలు
-బలం పుంజుకుంటున్న కాంగ్రెస్ పార్టీ.. నాయిని రాజేందర్ రెడ్డి

**తరంగాలు /హన్మకొండ ప్రతినిధి**
శనివారం వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్ఈ రెడ్డి ఆధ్వర్యంలో జూబ్లీహిల్స్ లో తెలంగాణరాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నివాసంలో,మాజీ ఎమ్మెల్సీ ,వరంగల్ కార్పొరేటర్లు, మాజీ కార్పొరేటర్లు మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ మాజీ ఎమ్మెల్సీ పుల్లా పద్మావతి భాస్కర్, వరంగల్ పశ్చిమ కార్పొరేటర్లు 61వ డివిజన్ కార్పొరేటర్ ఎలిగంటి రాములు 54వ డివిజన్ కార్పొరేటర్ గుంటి రజిత శ్రీనివాస్, ముఖ్యనాయకులు,సీనియర్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి రేవంత్ రెడ్డి కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.అనంతరం ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ 62వ డివిజన్ కార్పొరేటర్,63వ డివిజన్ కార్పొరేటర్ విజయశ్రీ రజాలి,10వ డివిజన్ కార్పొరేటర్ తోట వెంకన్న,5వ డివిజన్ కార్పొరేటర్ పోతుల శ్రీమన్,31వ డివిజన్ కార్పొరేటర్ మామిళ్ళ రాజు,అజిజ్ ఖాన్ మర్యాద పూర్వకంగా కలిశారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు తాటిశెట్టి విద్యాసాగర్, వీరగంటి రవీందర్,అబుబాకర్, మర్రి జనార్ధన్ పటేల్,బొజ్జ సమ్మయ్య, నలుబోల సతీష్, డాక్టర్ శ్రావణ్ కుమార్, యుగేందర్,రత్నాకర్,గాండ్ల స్రవంతి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ సైనికులు, అభిమానులు,తదితరులు పాల్గొన్నారు...





# మాజీ జెడ్పిటిసి జ్ఞాపకార్థంగా విద్యార్థులకు సైకిల్ల పంపిణీ

**తరంగాలు/కేసముద్రం/** కేసముద్రం మండలం మాజీ జడ్పీటీసీ అర్పణపల్లి ముద్దు బిడ్డ వేం పురుషోత్త రెడ్డి, జయంతి సందర్భంగా అర్పణపల్లి గ్రామ బాలికలు 8,9,10 వ తరగతి విద్యార్థులు ఉప్పరపల్లి జడ్పీ హైస్కూల్ లో రోజు నడుచుకుంటూ స్కూల్ కు వెళుతున్నారని ఈ విషయాన్నీ అర్పణపల్లి గ్రామ యూవకుడు వేంపు పురుషోత్తం రెడ్డి శిష్యుడు గంధం భరత్, వేం పురుషోత్తం రెడ్డి కుమారులైన వేం చేతన్, చరణ్ ల దృష్టికి తీసుకెళ్లారు వెంటనే వారు సానుకూలంగా స్పందించి వారి నాన్న కీర్తిశేషులు వేం పురుషోత్తం రెడ్డి జ్ఞాపకార్థం గా ఉప్పరపల్లి జడ్పీ హైస్కూల్ లో 8,9,10 వ తరగతులకు సంబందించిన 11మంది బాలికలకు సైకిళ్ళు, బాక్స్, పరీక్ష ఫ్యాడ్ లు, పెన్నులు, మరియు అర్పణపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు 5,6,7 తరగుతల విద్యార్థులకు పరీక్షా ఫ్యాడ్ లు, పెన్నులు, బాక్స్ లు వేం పురుషోత్తం రెడ్డి, సతీమణి వేం ఉమా, వారి కుమారులైన వేం చేతన్, చరణ్, వారి మనవళ్ల చేతుల మీదుగా సైకిళ్ళు పంపిణి చేయడం జరిగింది ఈ కార్యక్రమం లో అర్పణపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# కష్టపడి పనిచేసే వారి కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయి

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

కష్టపడి పనిచేయాలనుకునే యువత కోసం ఉద్యోగ అవకాశాలు క్యూ కడుతాయని వరంగల్ పోలీస్ కమిషనర్ తెలియజేసారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ అధ్వర్యంలో టీ.ఎం.ఐ ఫౌండేషన్ సహకారం హనుమకొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నందు నిరుద్యోగ యువతకై నిర్వహించిన మెగా జాబ్‌మేళాను వరంగల్ పోలీస్ కమిషనర్ జ్యోతి ప్రజ్వల చేసి ప్రారంభించారు.శనివారం ఉదయం ప్రారంభమైన ఈ మెగా జాబ్‌మేళాకు ముందుగా అన్‌లైన్‌లో పేర్లు నమోదు చేసుకున్న యువత పెద్ద సంఖ్యలో ఈ మేళాకు తరలిరాగా ఇరువైకి పైగా వివిధ కంపెనీలకు చెందిన హెచ్.ఆర్‌లు వచ్చిన యువతకు సంబంధించి విద్యార్హతలను బట్టి ఇంటర్యూలు నిర్వహించిన అనంతరం తమ సంస్థల్లో పనిచేసేందుకు నియామక పత్రాలను అందించారు.ఈ మెగా జాబ్‌మేళాలో మొత్తం మంది యువత వివిధ కంపెనీలు నియామక పత్రాలను అందజేసారు. ఈసందర్భంగా ఎర్పాటు చేసిన సమావేశంలో జాబ్ మేళాకు తరలివచ్చిన యువతను ఉద్దేశిస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ వెయ్యి కిలో మీటర్ల ప్రయాణం కూడా మొదటి అడుగుతోనే ప్రారంభం అవుతుంది. అలాగే యువత ఖాళీగా వుండకుండా తన విధ్యార్హతకు తగిన ఉద్యోగం కోసం ఎదురుచూడకుండా,వచ్చిన ఉద్యోగంలో ప్రతిభ కనబర్చడం ద్వారా యువత అనుకున్న లక్ష్యాలను సాధించడం సులువవుతుందని,యువతకు వచ్చిన అవకాశాలను అందిబుచ్చుకోని ముందుకు సాగిపోవాలని,ప్రపంచంలో ఎంతో మంది మేధావులు,వ్యాపారస్తులు వారికి లభించిన అవకాశాలను సద్వినియోగం చేసుకొని వారి అనుకున్న లక్ష్యాలను చేరుకున్నారు.ఇలాంటి వ్యక్తులను అదర్శంగా తీసుకోని యువత ముందుకు సాగిపోవాలని పోలీస్ కమిషనర్ తెలిపారు.అనంతరం ఈ జాబ్‌మేళాలో పోల్గోన్న యువతకు పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఉద్యోగ నియామక పత్రాలను అందజేసారు.ఈ కార్యక్రమములో సెంట్రల్ జోన్ డిసిపి అబ్దుల్ బారి,టీ.ఎం.ఐ ఫౌండేషన్ చైర్మన్ మురలీధరన్, ఏసిపిలు దేవేందర్ రెడ్డి,తిరుమల్, ఇన్స్‌స్పెక్టర్లు సతీష్,సంజీవ్,సత్యనారయణ రెడ్డి, షూకూర్,కె.డి.సి ప్రిన్స్‌పాల్ రాజీరెడ్డి,టీ.ఎం.ఐ ఫౌండేషన్ ప్రతినిధి కృష్ణతో పాటు వివిధ కంపెనీ చెందిన హెచ్.ఆర్,యువత పాల్గోన్నారు.

# ఎన్నికల కోడ్ వెంటనే అమలు చేయాలి

**-రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి వికాస్ రాజ్**






తరంగాలు/ఖమ్మం జిల్లా బ్యూరో ఖమ్మం

భారత ఎన్నికల సంఘం సాధారణ లోకసభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించిన నేపథ్యంలో వెంటనే ఎన్నికల కోడ్ అమలులోకి వస్తుందని, దీనిని పక్కాగా అమలు చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్, డిజిపి రవి గుప్తా, ఇతర రాష్ట్ర స్థాయి ఉన్నత స్థాయి అధికారులతో కలిసి లోకసభ కు జరగబోయే సాధారణ ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా నిర్వహించారు . ఈ సమావేశానికి నూతన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్, పోలీస్ కమీషనర్ సునీల్ దత్, అదనపు కలెక్టర్లు బి. సత్యప్రసాద్, డి. మధుసూదన్ నాయక్, నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, శిక్షణా కలెక్టర్లు మయాంక్ సింగ్, యువరాజ్, ట్రైయినీ ఐపీఎస్ మౌనిక లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ, భారత ఎన్నికల కమిషన్ సాధారణ లోకసభ ఎన్నికల 2024 కు షెడ్యూల్ విడుదల చేసిందని, దేశ వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిందని అన్నారు . దేశంలో 7 దశలలో పార్లమెంట్ సాధారణ ఎన్నికలు జరుగుతాయని, మన తెలంగాణలో పోలింగ్ నాలగవ దశలో మే 13 వ తారీఖు జరుగుతుందని, కౌంటింగ్ ప్రక్రియ జూన్ 4న ఉంటుందని అన్నారు. ఎన్నికల కమిషన్ షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో తక్షణమే ఎన్నికల ప్రవర్తన నియమావళి (ఎన్నికల కోడ్) అమలులోకి వస్తుందని, 24 గంటల వ్యవధిలో ప్రతి ప్రభుత్వ భవనాలలో వివిధ రాజకీయ పార్టీలకు, నాయకులకు సంబంధించిన హోర్డింగులు, నాయకుల ఫోటోలు , వాల్ రైటింగ్స్ తొలగించాలని, 48 గంటల వ్యవధిలో పబ్లిక్ ప్రాపర్టీస్ వద్ద హోర్డింగులు, ఫ్లెక్సీలు ఫోటోలు తొలగించాలని, ప్రైవేట్ స్థలాల్లో ఉన్న హోర్డింగులు, ఫ్లెక్సీలు, ఫోటోలను 72 గంటల్లో తొలగించాలని ఆయన అధికారులకు ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న వివిధ ప్రభుత్వ శాఖల వెబ్ సైట్, జిల్లా వెబ్ సైట్ లలో మంత్రుల ఫోటోలు, ముఖ్యమంత్రి ఫోటో లను తొలగించాలని అన్నారు. రాజకీయ పార్టీలు, వివిధ వర్గాలకు చెందిన ప్రజలకు ర్యాలీలు, సభల నిర్వహణకు అనుమతులు నిబంధనల ప్రకారం ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ విధానంలో జారీ చేయాలని ఆయన సూచించారు. ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా పోస్టల్ బ్యాలెట్ అందించే విధంగా వారి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని, ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది వివరాలు పక్కాగా నమోదు చేయాలని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓట్ల జారీలో ఎలాంటి ఇబ్బందులు జరగకుండా చూడాలని అన్నారు. ఎన్నికల నేపథ్యంలో అక్రమ నగదు, మద్యం ఇతర ప్రలోభాలకు ఓటర్లు గురికాకుండా ముందు జాగ్రత్త చర్యలు చేపట్టాలని, జిల్లాలలో అవసరమైన మేర చెక్ పోస్టులు ఏర్పాటు చేసి విస్తృతంగా తనీఖీలు నిర్వహించాలని, ఆధారాలు లేకుండా 50 వేలకు మించి నగదు ఎవరు ఎన్నికల దృష్ట్యా తీసుకోని వెళ్ళవద్దని అన్నారు. ఎన్నికల సందర్భంగా నిర్వహించే తనిఖీలలో నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని, సదరు జప్తు పై ఎక్కడ అప్పీల్ చేయాలో ఆ వివరాలు రశీదులో నమోదు చేయాలని అన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు సంబంధించిన ప్రకటనలకు అనుమతి వెంటనే అందించే విధంగా ఎంసిఎంసి పని చేయాలని అన్నారు. శాంతి భద్రతలు కట్టుదిట్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఎన్నికలకు సంబంధించి రిపోర్ట్ లు ప్రతి రోజూ సమర్పించే విధంగా జిల్లాలో వ్యవస్థ ఏర్పాటు చేయాలని అన్నారు. ఎన్నికల నిర్వహణ సందర్భంగా సామాజిక మాధ్యమాలలో ఎన్నికల యంత్రాంగంపై అపోహలు సృష్టించేలా వచ్చే ఫేక్ న్యూస్ లను ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేసి ఖండించాలని అన్నారు. ఎన్నికల యంత్రాంగంపై నమ్మకం కోల్పోయే విధంగా అసత్య ప్రచారాలు చేస్తున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన తెలిపారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ మాట్లాడుతూ, నూతన కలెక్టరేట్లో ఎన్నికల నిర్వహణ కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేయాలని, అందులో అవసరమైన మేర సిబ్బంది, వసతులు కల్పించాలని అన్నారు. అధికారులు తమకు కేటాయించిన విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని అన్నారు.ఈ సమావేశంలో ఎస్డీసి ఎం. రాజేశ్వరి, జెడ్పి సిఇఓ వినోద్, డిఆర్డీఓ సన్యాసయ్య, సిపిఓ శ్రీనివాస్, ఎన్నికల సూపరింటెండెంట్ రాంబాబు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న ఎమ్మెల్యే మురళి నాయక్

**-పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన**



తరంగాలు/కేసముద్రం/

మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కేసముద్రం మండలం తాళ్లపూస పెల్లి లోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 9 గంటలకు పూజా కార్యక్రమంలో పాల్గొని తర్వాత టి.ఎస్ మోడల్ స్కూల్ నందు కిచెన్ గది మరియు డైనింగ్ హాల్ నిర్మాణానికి తన సొంత నిధుల నుండి 10 లక్షల రూపాయలు మంజూరు చేసి దాని నిర్మాణానికి భూమి పూజ చేయడం జరిగింది. అదేవిధంగా పాఠశాలలో నీటి ఎద్దడి సమస్య పరిష్కరించుటకై నూతన మోటారు ఏర్పాటుకు 5 లక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. పాఠశాల లో ఎలాంటి అవసరాలు ఉన్నా అభివృద్ధి పనులు చేయుటకు నిధులను సమకూర్చుతాము. కానీ విద్యార్థులను ఉపాధ్యాయులు బోధన విషయంలో క్రమశిక్షణగా ఉండే విధంగా తీర్చిదిద్దాలని కోరడం జరిగింది. తర్వాత అమీనాపురం గ్రామంలోని మండల అంబేద్కర్ భవన నిర్మాణానికి పది లక్షల రూపాయలు మంజూరు చేసినారు. దాని భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి అంబేద్కర్ భవనం పూర్తి అయ్యేంతవరకు కావలసిన నిధులను సమకూర్చి భవన నిర్మాణాన్ని పూర్తి చేస్తానని ఈ సందర్భంగా హామీ ఇవ్వడం జరిగింది. ఎన్నికల ముందు ప్రచారంలో భాగంగా ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు వైభవ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ కు అంబేద్కర్ సంఘం నాయకులు కృతజ్ఞతలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించి సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంల లో డిసిసి ఉపాధ్యక్షులు అంబటి మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు గంటా సంజీవరెడ్డి, పీసీసీ సభ్యులు దస్రు నాయక్ , మండల పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వరరావు, బండారు దయాకర్, బట్టు శ్రీనివాస్, తరాల వీరేష్ యాదవ్, అంబేద్కర్ మండల గౌరవ అధ్యక్షులు పోలేపాక నాగరాజు, అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కామ సంజీవరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి నీరుటి సామేలు, జిల్లా ఉపాధ్యక్షులు మందుల కృష్ణమూర్తి, రాష్ట్ర నాయకులు తప్పెట్ల వీరన్న, అంబేద్కర్ మండల అధ్యక్షులు వల్లందాస్ రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ వేల్పుగొండ ఏలియా, మండల ప్రధాన కార్యదర్శి నాగెల్లి శ్రీనివాస్, అధికార ప్రతినిధి సోమారపు శ్రీరాములు, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్, దామర కొండ ప్రవీణ్ కుమార్ ఎక్స్ సర్పంచ్, ఏఐఎస్ఎఫ్ జాతీయ ఉపాధ్యక్షులు అశోక్ స్టాలిన్, గుజ్జునూరి బాబురావు, సోమారపు మదార్, విహెచ్పిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేపాక . శంకర్, జయరాజ్, అన్నిపాక వెంకన్న, సాయిబాబా, మిట్ట గడుపుల బిక్షపతి, నిత్య గడుపుల యాకూబ్, బిర్రు యుగేందర్, జల్లంపల్లి శ్రీనివాస్, గండి శ్రీనివాస్, దండు శ్రీనివాస్, పాల్గొన్నారు.



# పదవ తరగతి విద్యార్థుల పట్ల ప్రైవేట్ పాఠశాలల యజమాన్యం వైఖరి మారాలి

**-మంద సంపత్ కే వి పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి డిమాండ్**



తరంగాలు /హన్మకొండ ప్రతినిధి

ఈనెల 18 నుండి రాష్ట్రవ్యాప్తంగా జరిగే పదవ తరగతి పరీక్ష కోసం హాల్ టికెట్స్ ఇవ్వాలని పేరెంట్స్ ప్రైవేట్ స్కూళ్లలోకి వెళితే ఫీజులు కడితేనే ఇస్తామని అనేక రకాలుగా ప్రవేట్ స్కూల్లో యజమాన్యం ఇబ్బందులకు గురి చేస్తున్నారు. అనేక రకాల రోజువారి కూలీలుగా జీవిస్తున్న తమ తల్లిదండ్రుల ఆర్థిక పునాది సరిగా లేకపోవడం వలన ఫీజులు చెల్లించలేని అనేకమంది తల్లిదండ్రులు మానసికంగా..పిల్లలపై చదువుల కోసం ప్రభుత్వ పాఠశాలలో ఉన్న సౌకర్యాలు లేకపోవడం వలన అందరి తల్లిదండ్రులు కార్పొరేట్ విద్య కోసం పోటీ పడుతున్న ఈ పరిస్థితులలో చివరి వరకు చదివించలేని పరిస్థితులు అనేకం కావున తల్లిదండ్రులు పిల్లలు ఇబ్బందులు పడకుండా జిల్లా కలెక్టర్లు,డిఈవోలు పరీక్ష కేంద్రాలలో పిల్లలకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని వెంటనే ప్రైవేట్ స్కూళ్లలో యజమాన్యం హాల్ టికెట్స్ ఎలాంటి ఆంక్షలు లేకుండా ఇవ్వడానికి తగు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాం చదువుకున్న స్కూల్ నుండి హాల్ టికెట్ తీసుకోలేదని మనోవేదనతో చాలామంది పిల్లలు మానసికంగా ఇబ్బందులకు గురవుతున్నారు.వెంటనే ఈ సమస్యకి పరిష్కారం చేయాలని ప్రభుత్వాధికారులను సంపత్ డిమాండ్ చేశారు.

# సెంట్రల్ లైట్లను ప్రారంభించిన ఎంపీపీ కందగట్ల కళావతి



తరంగాలు /సంగెం

సంగెం మండలంలోని కుంటపల్లి, కృష్ణానగర్, తిమ్మాపురం గ్రామాల ముఖ్యకూడలి లలో సెంట్రల్ హైమాస్ లైట్లను ప్రారంభించిన ఎంపీపీ కందగట్లకళావతి. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ మండల ప్రజాపరిషత్ నిధులతో గ్రామాలలో రాత్రి సమయాలలో విద్యుత్ వెలుగులు కూడలిలలో వెలుతురు ఉండాలని ప్రజల సౌకర్యార్థం లైట్లు ఏర్పాటూచేశామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బొమ్మ పావని యుగేందర్,ఎక్స్ సర్పంచులు కావటి వెంకటయ్య , మోహన్, గన్ను శారద , ఎలుగోయ లింగయ్య, జున్న కొమురుమల్లు, జగన్నాచారి, జున్న రాజమల్లు, ప్రతాప్ , మొగిలి రాజమౌళి శ్రీనివాస్రెడ్డి ,మాజీ వార్డ్మెంబర్స్, నాయకులు పోల్గొన్నారు.

## కాకతీయ యూనివర్సిటీ

# భూములను కబ్జాదారుల నుండి కాపాడాలి

**-యూనివర్సిటీ రిజిష్టర్ కి వినతి పత్రం అందజేసిన....**
**-బీజేపీ నాయకులు...**



తరంగాలు/హన్మకొండ జిల్లా ప్రతినిధి: బిజెపి హనుమకొండ, వరంగల్ జిల్లా నాయకుల అధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ భూములను కబ్జాదారుల నుండి కాపాడాలని కాకతీయ యూనివర్సిటీ రిజిష్టర్ కి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ మాట్లాడుతూ టెండర్ డేట్ ముగిసిన తర్వాత కూడా ఇంకా పనులు ఎందుకు మొదలుపెట్టలేదు అని యూనివర్సిటీ అధికారులను నిలదీశారు.పూర్తి స్థాయి యూనివర్సిటీ భూముల చుట్టూ ప్రహరీ గోడను వెంటనే నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్, హనుమకొండ జిల్లా ప్రధాన కార్యదర్శి కొలను సంతోష్ రెడ్డి, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్, రెండు జిల్లాల నాయకులు, తీగల భరత్ గౌడ్, కందగట్ల సత్యనారాయణ, చల్లా జైపాల్ రెడ్డి, కనుకుంట్ల రంజిత్, వన్నాల వెంకటరమణ, జన్ను మధు, మార్టిన్ లుథార్, రఘునరెడ్డి, భరత్ వీర్, అరణ్య రెడ్డి, శ్రీరాం రెడ్డి, రాయపురపు కుమార స్వామి, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# పశువులకు టీకాలు వేయించాలి
## చికిత్స కంటే నివారణ మేలు

-ఎంపీపీ కందగట్ల కళావతినరహరి....



తరంగాలు /సంగెం
ఈరోజు పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో సంగెం మరియు కుంటపల్లి గ్రామాల లో పాడి పశువులకి గాలికుంటు టీకాలు వేయడం ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శ్రీమతి కందకట్ల కళావతి నరహరి గ మాట్లాడుతూ పశువులకి రోగం రావడానికి కంటె ముందే టీకా వేయడం ద్వారా ఆ రోగం బారిన పడకుండా కాపాడుకోవచ్చని కావున పాడి రైతులు తమ పశువులకి గాలికుంటు నివారణ టీకాలు వేసుకొని పశుసంపదను రోగాల బారి నుండి కాపాడుకోవాలని తెలిపారు ఈ కార్యక్రమంలో మండల పశు వైద్యాధికారి డాక్టర్ వల్లే రాజు మరియు సంగెం ఎంపిటిసి మల్లయ్య ,కందగట్లనరహరి,పురం శ్రీను, సెక్రటరీస్ రవీందర్ , వహీద్ హమ్మద్ , కోడూరి సదయ్య, పులి సాంబయ్య, రైతులు పాల్గొన్నారు

# దోపిడీకి పాల్పడ్డ కల్వకుంట్ల కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలి

-కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకుడు
సాయిలి. ప్రభాకర్......



తరంగాలు /సంగెం
తెలంగాణ సెంటిమెంటుతో వచ్చిన అధికారాన్ని అడ్డం పెట్టుకొని కల్వకుంట్ల కుటుంబ సభ్యులు వారి బంధుమిత్ర బృందం రాష్ట్రంలోని అన్ని రకాల వనరులను, ఖనిజాలను రాష్ట్ర బడ్జెట్ ను సిగ్గు ఎగ్గు లేకుండా లక్షల కోట్ల రూపాయల కు దోచుకున్నారు దాచుకున్నారని ఇటీవల బయటపడ్డ అనేక ఉదంతాలు తెలియచేస్తున్నాయి. అ ప్రతి రంగంలో ప్రతి వ్యవస్థలో దోపిడి జరిగిందని ఇటీవల శ్వేత పత్రాలు విచారణ నివేదికలు వార్త కథనాలు బయటపెట్టినాయి దేశంలోనే తెలంగాణ మహిళలు గౌరవప్రదంగా జీవించే విశిష్టమైన వర్గం. కానీ దురదృష్టకరమైన విషయం బ్యూటీ పార్లర్ నడిపి జీవనం గడిపిన చరిత్ర గల కల్వకుంట్ల కవిత ముఖ్యమంత్రి బిడ్డ తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకొని రాష్ట్రంలో అనేక అవకతవకలలో పాలుపంచుకొని వేలాది ఎకరాల భూములను సొంతం చేసుకున్న విషయం కూడా వార్తా కథనాలు వచ్చినాయి. తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ను భ్రష్టు పట్టించారు సింగరేణి బొగ్గు గనుల వ్యవహారంలో అనేక వేల ఉద్యోగాలు అమ్ముకున్న ఉదాంతం కూడా న్యాయ విచారణ చేస్తే బయట పడుతుందని వార్తలు వెలువడ్డాయి. అంతటితో ఆగకుండా సారా వ్యాపారంలో చొరబడి ఢిల్లీ లిక్కర్ మాఫియా లో కుంభకోణాల్లో కీలక పాత్ర పోషించి అడ్డంగా దొరికి చట్టపరంగా అరెస్టు కావడం ప్రజలు సాధారణ విషయంగా పరిగణించాలి. సాధారణ పౌరులు ఏ చిన్న పొరపాటు చేసినా చేయకున్నా కల్వకుంట్ల పాలనలో చిత్రహింసలకు గురి చేయడం నెలల తరబడి బెయిల్ రాకుండా అరెస్టు చేసి ఉంచడం మనం పత్రికల్లో చూసాం రాక్షస పాలన కొనసాగించిన బారాసా పార్టీ నాయకులకు కల్వకుంట్ల కవిత అరెస్టు కావడం జీర్ణించుకోలేక ఇంకా రోడ్ల పై పడి రాస్తా రోకో చేయడం ప్రజలు నవ్వుకుంటున్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బోర్ల బొక్కల పడ్డప్పటికీ, బుద్ధి రాలేదు తెలంగాణ ప్రజలు ఉద్యమకారులు ఉద్యోగులు నిరుద్యోగులు యువకులు విద్యార్థులు ప్రజాస్వామ్యమిక వాదులు కవిత అరెస్టు గురించిన రాస్తారోకో లను అరాచకాలను ప్రజలు ఖండించాలి. వ్యతిరేకించాలి తప్పు చేసిన కల్వకుంట్ల కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలనీ కాంగ్రెస్ వరంగల్ జిల్లా నాయకుడు సాయిలి. ప్రభాకర్ డిమాండ్ చేశారు అన్నారు

## ఎన్నికలకు
# ఇక మేం కూడా సిద్ధమే



తరంగాలు-అమరావతి
ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసిన నేపథ్యంలో అందుకు తాను సిద్ధం'.. అంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ట్వీట్ చేశారు. దేశ వ్యాప్తంగా లోక్‌సభ ఎన్నికలతో పాటు నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలకు సంబంధించి సెంట్రల్ ఎలక్షన్ కమిషన్ ఎన్నికల షెడ్యూల్ విడుదల చేసింది. ఇక ఆంధ్రప్రదేశ్‌లోని 175 అసెంబ్లీ సీట్లకు, 25 లోక్ సభ స్థానాలకు ఒకే విడతలో ఎన్నికలు నిర్వహించనున్నటు పేర్కొంది. ఈ ఎన్నికలను ఏడు దశల్లో నిర్వహించనుండగా, ఏపీలో ఎన్నికలు నాల్గో విడతలో నిర్వహించనున్నట్లు సీఈసీ తెలిసింది. ఆంధ్రప్రదేశ్‌లో మే 13వ తేదీన పోలింగ్, జూన్ 4వ తేదీన కౌంటింగ్ ఉంటుందని సీఈసీ తెలిపింది. దీంతో మేం సిద్ధం అటూ జగన్ ట్వీట్ చేశారు.

## రాజకీయ కుట్రపై
# భగ్గుమన్న బిఆర్ఎస్

- ప్రధాని మోదీ, సీఎం రేవంత్ రెడ్డి కుట్ర తోనే ఎమ్మెల్సీ కవిత అరెస్టు..
-పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకే బీజేపీ, కాంగ్రెస్ ఎత్తుగడ..
-కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తవుతున్నా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు...
-రానున్న ఎంపీ ఎన్నికల్లో బరాస అత్యధిక సీట్లు కైవసం చేసుకుంటుంది...
-మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు...





తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట: ఎమ్మెల్సీ కవిత అరెస్టులో ప్రధాని మోదీ తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుట్ర ఉందని.. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని దెబ్బతీసేందుకు చేసిన ఎత్తుగడే ఈడి అరెస్టని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. శనివారం వరంగల్ జిల్లా వర్ధన్నపేట పట్టణ కేంద్రంలోని వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై ఎమ్మెల్సీ కవిత అరెస్టు ను నిరసిస్తూ టిఆర్ఎస్ శ్రేణులు రాస్తారోకో నిర్వహించారు. ఈ నిరసన కార్యక్రమానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హాజరయ్యారు. దీంతో వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై భారీ సంఖ్యలో వాహనాలు నిలిచిపోయాయి. విషయం తెలుసుకున్న వర్ధన్నపేట ఎస్సై ప్రవీణ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని టిఆర్ఎస్ శ్రేణులను శాంతింపజేసి నిరసన కార్యక్రమాన్ని విరమింపజేశారు. ఈ సందర్భంగా ఎర్రబెల్లి మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు పూర్తవుతున్నా ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. కెసిఆర్ ఇచ్చిన విద్యుత్, నీళ్లు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, రైతుబంధు, రైతు బీమా తప్ప కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదని తీవ్ర విమర్శలు గుప్పించారు. అధికారం కోసం తమ పార్టీని వీడి పక్క పార్టీలకు నాయకులు వెళు తున్నారని.. కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దనున్నట్లు ఎర్రబెల్లి అన్నారు. కష్టకాలంలో పార్టీకి అండగా నిలిచిన వారికే ప్రజల మద్దతు ఉంటుందని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. రానున్న ఎంపీ ఎలక్షన్లలో బరాస అత్యధిక సీట్లతో విజయకేతనం ఎగరవేనున్నట్లు ఎర్రబెల్లి ఆశాబావ వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అన్నమనేని అప్పారావు, జెడ్పీటీసీ మార్గం బిక్షపతి, మండల పార్టీ అధ్యక్షుడు తూల్ల కుమారస్వామి, మాజీ మార్కెట్ చైర్మన్ గుజ్జ సంపత్ రెడ్డి, సీనియర్ నాయకులు గుజ్జ గోపాల్ రావు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సమ్మి గౌడ్ సేవలు సర్వాంతర్యామి

-850 మంది విద్యార్థులకు 2 లక్షల 50 వేల రూ విలువ గల పరీక్షా సామాగ్రి అందజేసిన సమ్మి గౌడ్ ఫౌండేషన్
-పదవులు లేకపోయినా పేదల కోసం పరితపించే వాడు చెలివేరు సమ్మయ్య గౌడ్: పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు
-సహాయం అనే పదానికి అర్థవంతమైన నిర్వచనం చిలువేరు సమ్మయ్య గౌడ్: ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నరసయ్య
-విద్యార్థులకు ప్రోత్సాహకారంగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ సేవలు: ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య
-10/10 గ్రేడ్ సాధించిన ప్రతి విద్యార్థికి సమ్మి గౌడ్ ఫౌండేషన్ తరపున 5,116 రూ లు ప్రోత్సాహక బహుమతి





తరంగాలు/కేసముద్రం/
కేసముద్రం స్టేషన్ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు సమ్మి గౌడ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పెన్సిల్,షార్ప్నర్, ఎరేజర్ లతో కూడిన పరీక్ష సామాగ్రి కిట్ లను ఫౌండేషన్ వ్యవస్థాపక చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ అందజేశారు. పాఠశాల ఆవరణలో ప్రధానోపాధ్యాయులు బందెల రాజు అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్యఅతిథిగా సమ్మి గౌడ్ ఫౌండేషన్ ప్రతినిధులు, శ్రేయోభిలాషుల చేతుల మీదుగా విద్యార్థులకు పరీక్ష సామాగ్రి అందజేశారు. ఈ సందర్భంగా సమ్మిగౌడ్ ఫౌండేషన్ చైర్మన్ చిలువేరు సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ మంచిగా చదువుకున్న విద్యార్థులకు భవిష్యత్తులో ఉన్నత స్థానం లభిస్తుందని, దేవాలయం లాంటి పాఠశాలలో భగవంతుడి స్వరూపం లాంటి ఉపాధ్యాయుల పాఠాలను శ్రద్ధగా విని, కష్టం అనుకోకుండా ఇష్టపడి చదివి జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆకాంక్షించారు. అదేవిధంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బందెల రాజు మాట్లాడుతూ సమాజంలో చదువుకున్న వారికి మాత్రమే మంచి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థులు కూడా ఉన్నత స్థాయి చదువుతో మంచి గుర్తింపును సాధించి, తల్లిదండ్రులకు, పాఠశాలకు, ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలన్నారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా హాజరైన సమ్మి గౌడ్ ఫౌండేషన్ గౌరవ సలహాదారులు సామల నర్సయ్య విద్యార్థులకు నాణ్యమైన పరీక్ష సామాగ్రిని అందజేయడం సంతోషకరమని, ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్య గౌడ్ కు ప్రభుత్వ పాఠశాలల పట్ల మక్కువ ఎక్కువ అన్నారు. అదేవిధంగా ఎన్ని లక్షలు సంపాదించిన సహాయం చేసే వారు లేని ఈ రోజుల్లో మండల కేంద్రంలో అనేకమంది నిరుపేదలకు ఎన్నో రకాలుగా సహాయం చేస్తూ,ప్రభుత్వ పాఠశాలల్లో కళాశాలలలో పరీక్ష సామాగ్రిని అందజేయడం గర్వించదగ్గ విషయమని ఏ పదవి లేనప్పుడే ఎన్నో విధాల ప్రజలకు సహాయ సహకారాలు అందిస్తున్న అతడు రాజకీయాల్లోకి అరంగేట్రం చేసినా కూడా మేమంతా కలిసికట్టుగా మా సహాయ సహకారాలు అందిస్తామన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయులు ముదిగిరి సదయ్య మాట్లాడుతూ సహాయం చేయాలని మంచి వ్యక్తిత్వం కలిగి నిరుపేదలు ఎదురు చూడకుండానే సహాయాన్ని వారి తలుపు తట్టి అందజేయడం గమనార్హం అని ఇలాంటి వ్యక్తి సమాజానికి అవసరమని,వీరి ఫౌండేషన్ ద్వారా అందే సేవలు చాలా గొప్పవని అన్నారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోట కనకయ్య మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే నా దేవుళ్ళు అనే ఒక లక్ష్యంతో ఏమీ ఆశించకుండా సమ్మి గౌడ్ సేవలు అందజేస్తున్న సమ్మయ్య గౌడ్ కి మా తరఫున అభినందనలు తెలియజేస్తున్నామని, కొంతమందికి ధనం ఉండి గుణం ఉండదు, కొంతమందికి గుణం ఉండి ధనం ఉండదు కానీ అవి రెండు కలిగియున్న సమ్మయ్య గౌడ్ ను చూసి అతడు మండల కేంద్రంలో అందిస్తున్న సేవలను గుర్తించి అందరము వారికి చేదోడు వాదాడుగా నిలబడాలని,సమాజం పట్ల ప్రత్యేక శ్రద్ధ కలిగిన చిలువేరు సమ్మయ్య గౌడ్ భవిష్యత్తులో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపట్టాలని ఆకాంక్షించారు. స్వార్థం పెరిగిపోతున్న ప్రస్తుత కాలంలో ప్రజల అవసరాలను గుర్తించి తన వంతు సహాయంగా ముందుకు వస్తూ ఉన్నదాంట్లో సమాజంలోని నలుగురికి సహాయం చేస్తూ తలలో నాలుకలా,కుటుంబ సభ్యుడిగా సేవ చేస్తున్న చిలువేరు సమ్మయ్య గౌడ్ ను అభినందించారు. అదేవిధంగా 850 మందికి రెండు లక్షల 50వేల రూపాయల విలువ గల పరీక్షా సామాగ్రిని మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలల కళాశాలల విద్యార్థులకు అందజేయడం సంతృప్తిగా ఉందని ఈ కార్యక్రమాలు చేయడానికి సహకరించిన ఎంఈఓకు, మండల నోడల్ ప్రధానోపాధ్యాయులకు, పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, పాఠశాలల బృందానికి, సమ్మి గౌడ్ ఫౌండేషన్ ద్వారా ప్రతి ఒక్కరికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని అన్నారు చిలువేరు సమ్మయ్య గౌడ్. ఈ కార్యక్రమంలో సమ్మి గౌడ్ ఫౌండేషన్ సభ్యులు చిలువేరు సాయి గౌడ్, సంపత్, కాంగ్రెస్ కి సంబరం విలేజ్ గ్రామ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్ల రవి,వీరేందర్, కొండేటి కళాధర్, శీలం మహేష్, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు జి. శ్రీనివాస్, నరసింహారెడ్డి, కృష్ణవేణి, మధు, యాదగిరి,మదన్ మోహన్,శ్రీను,సదయ్య, సురేష్, చందర్,లక్ష్మి, భద్ర సింగ్, శ్రీవిద్య,సత్య జుబేర్ అలీ,విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను టచ్ చేస్తే బిఆర్ఎస్‌లో మిగిలేది ముగ్గురే

(మొదటి తరువాయి)

అన్నట్లు ఉండేది. మా వంద రోజుల పాలన సంపూర్ణ సంతృప్తినిచ్చింది. అధికారం చేపట్టిన 24 గంటల్లోనే తొలి హామీ అమలు చేశాం. మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని వినియోగించుకుంటున్నారు. ప్రతి నియోజకవర్గంలో 3500 ఇళ్ల పథకాన్ని ప్రారంభించాం. 3 నెలల్లో 30 వేల ఉద్యోగాలు ఇచ్చి చరిత్ర సృష్టించాం అన్నారు. గత భారాస ప్రభుత్వం టీఎస్‌పీఎస్‌సీని అవినీతికి అడ్డాగా మార్చింది. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ప్రక్షాళన చేపట్టాం. ఉచిత విద్యుత్ హామీ అమలులో భాగంగా 38 లక్షల జీరో బిల్లులు అందజేశాం. ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు లక్ష్యంగా పనిచేశాం. పన్ను ఎగవేతదారులపై కఠినంగా వ్యవహరించి.. ఆదాయాన్ని స్థిరీకరించాం అని అన్నారు. ఈ సందర్భంగా కవిత అరెస్టు విషయంపై సీఎం స్పందించారు. కవిత అరెస్టును కేసీఆర్ ఖండించలేదు. ఆయన మౌనాన్ని ఏవిధంగా అర్థం చేసుకోవాలి. ఆమె అరెస్టుపై కేసీఆర్, నరేంద్ర మోదీ ఎందుకు మౌనంగా ఉన్నారు. దాని వెనక వ్యూహం ఏంటి? గతంలో ఈడీ వచ్చాక మోదీ వచ్చేవారు.. కానీ నిన్న మాత్రం మోదీ, ఈడీ కలిసే వచ్చారు. కేసీఆర్ కుటుంబం, భాజపా మద్యం కుంభకోణాన్ని నిరంతర ధారావాహికలా నడిపించారు. ఈ అరెస్ట్ భాజపా, భారాస ఆడుతున్న డ్రామాగా రేవంత్ అభివర్ణించారు. ఎన్నికల షెడ్యూల్‌కు ఒక రోజు ముందు జరిగిన ఈ పరిణామాన్ని ఏమని అర్థం చేసుకోవాలి? 12 స్థానాల్లో కాంగ్రెస్ గెలుస్తుందని సర్వేలన్నీ చెబుతున్నాయి. మమ్మల్ని దెబ్బతీసేందుకు భాజపా-భారాస చిల్లర రాజకీయాలు చేస్తున్నాయని మండిపడ్డారు. ఈ అరెస్టు ఎన్నికల స్టంట్. రాష్ట్రానికి మోదీ చేసిందేమీ లేదు. ప్రధానిగా ఆయన చౌకబారు ప్రకటనలు చేయడం సరికాదు. తెలంగాణను అవమానించిన మోదీకి ఇక్కడ ఓట్లు అడిగే అర్హత లేదని రేవంత్ మండిపడ్డారు. అలాగే ఎమ్మెల్సీ కవిత అరెస్ట్ పై సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. కవిత విషయంలో తండ్రిగా కేసీఆర్ ఇంకా రియాక్ట్ కాకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. కనీసం పార్టీ సభ్యురాలిగా కూడా కవితను చూడడం లేదన్నారు. మోదీ, కేసీఆర్ డ్రామాలు ఆపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ ను దెబ్బకొట్టేందుకు నాటకం ఆడుతున్నారని రేవంత్ రెడ్డి అన్నారు. లిక్కర్ స్కాంపై కేసీఆర్ కుటుంబం, బీజేపీ ప్రభుత్వం సీరియల్‌లో మాదిరిగా డ్రామా చేస్తున్నారని అన్నారు. ఇద్దరూ కలిసి వ్యూహాత్మక రాజకీయ ఎత్తుగడ చేస్తున్నారన్నారు. ఈ డ్రామాను తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారన్నారు. వందరోజుల్లో ప్రజలు చూపించిన సానుభూతి మరువలేనిదని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తామని మాట ఇస్తున్నామని మరోసారి స్పష్టం చేశారు. అపరిష్కృతంగా ఉన్న సమస్యలన్నింటినీ పరిష్కస్తామన్నారు. 8 లక్షల మంది 500 రూపాయలకే సిలిండర్ కొన్నారని.. 37 లక్షల మందికి జీరో బిల్ ఇచ్చామని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కొందరికి జీరో బిల్ ఇవ్వలేకపోయామని చెప్పారు. మార్పు కావాలి కాంగ్రెస్ కావాలి అని ప్రజల్లోకి వెళ్ళామని.. ప్రజలకు ఆరు గ్యారంటీలు ఇచ్చామని వెల్లడించారు. ప్రభుత్వం ఏర్పాటైన మొదటి రోజు నుండే ఆరు గ్యారంటీల అమలుపై దృష్టి పెట్టామన్నారు. గత పదేండ్లలో కేసీఆర్ ఆర్థిక వ్యవస్థను దిగజార్చారని విమర్శించారు. గత ప్రభుత్వ చిక్కుముడులు ఒక్కక్కటిగా విప్పుతున్నామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. ఇకపోతే ప్రభుత్వాన్ని పడగొడతామంటున్న బీఆర్ఎస్ కు సీఎం రేవంత్ రెడ్డి వార్నింగ్ ఇచ్చారు. తాము తలుచుకుంటే బీఆర్ఎస్‌లో ముగ్గురే మిగులుతారని అన్నారు. మమ్మల్ని టచ్ చేస్తే కథ వేరే ఉంటదని..తన పని తనను చేసుకోనివ్వాలన్నారు. పార్లమెంట్ ఎన్నికలు తమ 100 రోజుల పాలనకు రెఫరెండమని చెప్పారు. తెలంగాణలో కాంగ్రెస్ వంద రోజుల పాలన సంతృప్తినిచ్చిందన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలన్నదే తమ లక్ష్యమన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలకు కట్టుబడి ఉన్నామని.. ఇప్పటికే ఐదు గ్యారంటీలను అమలు చేశామన్నారు. మిగిలిన గ్యారంటీలను అమలు చేయడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. నెలల్లో 30 వేల ఉద్యోగాలిచ్చామని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడుతున్నా యని చెప్పారు. టీఎస్పీని ప్రక్షాళన చేశాం.. 30 రోజుల్లో చరిత్ర సృష్టించామన్నారు. గతంలో సీఎంగా ఉన్న కేసీఆర్ ప్రజల్ని కలవలేదు.. ప్రజాపాలనలో మేం ప్రజల దగ్గరకే పాలన తీసుకెళ్తున్నామని చెప్పారు. రాష్ట్రాభివృద్ధికోసం మెట్టు దిగిన, రాష్ట్ర సంక్షేమం కోసం అందరితో కలిసి ముందుకెళ్తున్నా. పక్క రాష్ట్రాలతో గిల్లికజ్జాలు పెట్టుకోవడం లేదని తెలిపారు. టీఆర్ఎస్ నకలుగా మారిన టీఎస్‌ను టీజీగా మార్చామన్నారు. రాష్ట్ర కేబినెట్ మంత్రులు రోజుకు 18 గంటలు పనిచేస్తున్నారు.. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు భాధ్యతగా వ్యవహరిస్తున్నారని కొనియాడారు.

## ఢిల్లీ మద్యం కేసుతో తెలంగాణకు ఏం సంబంధం?

### -ఇక్కడ ఆందోళనలు ఎందుకు చేస్తారు: కోమటిరెడ్డి



తరంగాలు-హైదరాబాద్

దిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. ఇలా చేయడం ప్రజలను అవమానించడమే అన్నారు. ఓ అవినీతి కేసులో చర్యలు తీసుకుంటే ధర్నాలు చేసి ఏం సందేహం ఇవ్వబోతున్నారని అన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.ఆనాడు ధర్నాలు అడ్డుకున్న వారే.. నేడు చేయడం విడ్డూరం. ఏపీ అంశాలపై హైదరాబాద్‌లో నిరసనలు ఎందుకన్నారు. కానీ ఇప్పుడు కవితను ఈడీ అరెస్టు చేస్తే రాష్ట్రంలో ఆందోళనలు ఎందుకు చేస్తున్నారు? దిల్లీలోని ఈడీ కార్యాలయం ముందు చేసుకోండి. అమాయక కార్యకర్తలను రోడ్లపైకి తీసుకుని రావద్దని కోమటిరెడ్డి మండిపడ్డారు. ఆనాడు కెటిఆర్ హైదరాబాద్‌లో ధర్నాలను నిరసించిన విషయాన్ని ప్రస్తావించారు. ఢిల్లీ మద్యం కేసుకు, తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ప్రశ్నించారు. కవితను ఈడీ అధికారులు అరెస్టు చేశారని తెలిపారు. ఇందుకు నిరసనగా ధర్నాలు చేసి ప్రజలను ఇబ్బందులు పెట్టడం ఎందుకన్నారు. గతంలో చంద్రబాబు అరెస్టును ఖండిస్తూ నిరసనలు తెలిపితే అడ్డుకున్నారని గుర్తు చేశారు.

# కార్పోరేట్ క్రీడలో బలవుతున్న పిల్లలు

తరంగాలు-హైదరాబాద్,: ఇటీవలి కాలంలో విద్యార్థుల ఆత్మహత్యలు ఆందోళన కలిగిస్తున్నాయి.కోచింగ్ సెంటర్లల చేరిన వారు సైతం ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కోట లాంటి పట్టణాల్లో వరుస ఆత్మహత్యలు ఆందోళన కలిగించేవిగా ఉన్నాయి. గురుకులాల్లో సైతం విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడడం చూస్తున్నాం. తల్లిదండ్రులు కూడా పిల్లలను రుద్దాలనే ప్రయత్నాల్లో ప్రాణాలు పోయాక ఆవేదన చెందుతున్నారు. ఇందుకు గల కారణాల గురించి మాట్లాడిన ప్రతిసారీ పిల్లలపై రుద్దుతున్న చదువు...ఒత్తిడి అంశం బలంగా కనిపిస్తున్నది. గతంలో నీరదారెడ్డి కమిటీ చేసిన సూచనలు బుట్టదాఖలు అయ్యాయి. వాటి గురించి ఎవరూ మాట్లాడడం లేదు. అప్పుడు చాలామంది పిల్లలకు ఆసక్తి ఉన్న చదువుల గురించి, ఒత్తిడి తట్టుకునే మానసిక సంసిద్ధత గురించి, కౌన్సిలింగ్ వంటి చర్యల గురించి ఎన్నో సూచనలు సలహాలు వస్తున్నాయి. ఆ తరవాత వాటిని అంతా మరచి పోతున్నారు. విద్యార్థుల ఆత్మహత్యలు జరిగిన ప్రతిసారీ ప్రభుత్వాలు అధికారిక సమీక్షా సమావేశాలు ఏర్పాటు చేసి, తూతూ మంత్రంగా కొన్ని ప్రకటనలు చేసి చేతులు దులుపుకోవడం ఆనవాయితీగా మారింది.ఆత్మహత్యల సంఘటన తరవాత కొంత ఆందోళన చేయడం అంతా సద్దుమణిగి పోవడం చూస్తున్నాం. అలాంటి మరొక మరణం సంభవించే వరకూ అందరూ మౌనం వహించడం జరుగుతుంది. ఉమ్మడి రాష్ట్రంలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించడానికి ఏర్పాటైన ప్రొఫెసర్ నీరదా రెడ్డి కమిటి కార్పొరేట్ కాలేజీలను 'కాన్సంట్రేషన్ కాంప్స్'గా అభిశంసించి, విలువైన సిఫార్సులు చేసింది. అయితే ప్రభుత్వాల స్వార్ధ ప్రయోజనాల వల్ల, ఆ సిఫార్సు లేవీ ఆచరణకు నోచుకోక బుట్టదాఖలయ్యాయి. ఒత్తిడి కలిగించే చదువుల గురించి గాక, ఆ ఒత్తిడి నివారణ గురించి ఎందుకు మాట్లాడడం లేదన్ని ముఖ్యం. అంతులేని ఒత్తిడిని కలిగించే ఈ చదువుల విధానానికి రూపకల్పన చేసింది ఎవరన్నది కూడా ముఖ్యం. స్కూళ్లు, కాలేజీల్లో కార్పోరేట్ కల్చర్ వచ్చాక తీవ్ర ఒత్తిడి పెరిగింది. వారిని మిక్సీలో వేసి రుబ్బుతున్నారు. దీంతో పిల్లలు ఒత్తిడి తట్టుకోలేక పోతున్నారు. పిల్లలకు మంచి ప్రమాణాలతో విద్యనందించే బాధ్యతను విడనాడి, ప్రైవేటీకరణకు ఊతమిచ్చి, అక్కడితో ఆపకుండా అక్రమంగా గొలుసుకట్టు కార్పొరేట్ విద్యాసంస్థలను అనుమతించి, వాటిలో అతికొన్నింటిని గుత్తాధిపత్యం వహించే స్థాయికి తెచ్చిన దాంట్లో ప్రభుత్వాలదే బాధ్యత. విద్యా వ్యాపార పోటీలో మార్కులు, ర్యాంకులే పరమావధిగా తయారై, వాటి ఆధారంగా పిల్లల సెక్షన్స్ విడదీయడం జరుగుతోంది. దీనితో తక్కువ మార్కులు, తక్కువ ర్యాంకులు వచ్చిన పిల్లలలో న్యూనతాభావం పెంపొంది, మరింత ఒత్తిడికి గురవుతున్నారు. అలాగే ఆ సంస్థలలో పనిచేస్తున్న అధ్యాపకులపై, పిల్లలను చేర్పించిన తల్లిదండ్రులపై కూడా ఒత్తిడి పెరుగుతోంది. ఈ అవాంఛనీయ, అశాస్త్రీయ పోటీ మంటల్లో పిల్లలు శలభాల్లా బలైపోతుంటే, తల్లిదండ్రులు కన్నీరుమున్నీరవుతున్నారు. కార్పోరేట్ విద్యాసంస్థల నుంచి లబ్ది పొందుతున్న పార్టీలు మాత్రం ఇలాంటి ఘటనలపై పెద్దగా స్పందించడం లేదు. అధిక ఫీజులు చెల్లించి కోచింగ్ తీసుకున్న నగరాలు, మహానగరాల నుండి వచ్చిన విద్యార్థులు మాత్రమే కళాశాలల్లో ప్రవేశం పొందగలుగుతున్నారు. ప్రభుత్వాల విధానాలు ప్రజల జీవితాలను అంతటా ప్రభావితం చేస్తున్నప్పుడు ప్రజలు కూడా అటే మొగ్గ చూపుతున్నారు. ఆస్తులు అమ్మైనా, అప్పులు చేసైనా, తల తాకట్టు పెట్టైనా పేరు మోసిన, బ్రాండ్ ఇమేజ్ ఉన్న విద్యా సంస్థలలో చదివించాలని తాపత్రయపడుతుండడం వల్ల కూడా పిల్లలు బలవుతున్నారు.ఈ క్రమంలో పాలకులు ప్రభుత్వ విద్యా సంస్థలను భ్రష్టు పట్టించాయి. అక్కడ వారు కోరుకున్న చదువులు రావనే భావం తల్లిదండ్రులలో బలంగా నాటుకు పోయింది. ఈ పరిస్థితులను అవకాశంగా తీసుకున్న కార్పొరేట్ విద్యా సంస్థలు చేస్తున్న ప్రచారం తల్లిదండ్రులను ఆకట్టుకుంటోంది. నిజానికి స్కూళ్లలో ఒకే రకమైన సంస్కృతి కి విద్యాశాఖ ఇప్పటికైనా కృషి చేయాలి. పేద,ధనిక తేడా లేకుండా చేయాలన్న సంకల్పం చాటాలి. పాఠశాల స్థాయిలోనే ఎలాంటి భేదభావాలు లేకుండా పిల్లలు చదువుకోగలిగేలా చూడాలి. పిల్లల్లో ఎలాంటి విభేదాలు రాకుండా విద్యావిధానం సాగాలి. అప్పుడే ఓ మంచి సమాజం ఎదగ గలదు. విద్యా సంస్థల్లో ఒత్తిడిని జొప్పించాలని చూడడం సరికాదని పెద్దలు గుర్తించాలి. ఇందుకు అనుగుణంగా విద్యారంగంలో మార్పులు రావాల్సి ఉంది.

## వందరోజుల్లో ప్రజా సంక్షేమం లక్ష్యంగా సాగాం

### -ఇందిరమ్మ రాజ్యంతో పేదలకు న్యాయం: పొంగులేటి



తరంగాలు-ఖమ్మం

పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ రాబోతోందని, మళ్లీ కాంగ్రెస్‌దే విజయమని రెవిన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శనివారం కూసుమంచిలో సీసీ రోడ్ల పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు. వేసవికాలంలోనే శంకుస్థాపన చేసిన రోడ్లు పూర్తి చేయాలన్నారు. అందరి దీవెనలతో ఇందిరమ్మ రాజ్యం వచ్చిందన్నారు. రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇందిరమ్మ ఇళ్ళు కట్టిచ్చారని.. గడిచిన ప్రభుత్వం మాటలతో కాలయాపన చేసిందని విమర్శించారు. ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు అవుతుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అన్నింటినీ నెరవేరుస్తామని చెప్పారు. త్వరలోనే అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు ఇస్తామని స్పష్టం చేశారు. డ్రామా రాజకీయాలు చేస్తున్నారన్నారు. ఎన్నికల్లో లాభం పొందాలని కేంద్రంలో అధికారంలో ఉన్న ప్రభుత్వం... మొన్నటి వరకు అధికారంలో ఉన్న ప్రభుత్వం డ్రామాలడుతున్నాయని ఆరోపించారు. మీ అందరి దీవెనలు ఈ ప్రభుత్వనికి ఉండాలని... ఎన్ని కుయుక్తులు పన్నినా మీ కోరికలు నెరవేర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

# వర్ధన్నపేట పై దయన్న చూపు

**“- పుట్టినిల్లుపై ఫోకస్**

**-టార్గెట్ 2028**

**-‘ 2025లో దేశవ్యాప్త డీలిమిటేషన్..**

**-‘వర్ధన్నపేట జనరల్ కు మారుతుందని ఆశలు**

వరంగల్ బ్యూరో(తరంగాలు):-

వర్ధన్నపేట నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు వేగంగా మారుతున్నాయి. మాజీ మంత్రి, డబుల్ హ్యాట్రిక్ నేత ఎర్రబెల్లి దయాకర్ రావు తన మెట్టినిల్లును వీడి.. పుట్టింటికి పయనమయ్యారు. పాలకుర్తిలో ఓటమితో ఆయన తన రూటు మార్చుకున్నారు. వర్ధన్నపేట గాజా మాజీ ఎమ్మెలే రమేష్ బీఆర్ఎస్ ను వీడుతున్నారనే ప్రచారంతో.. అదే పార్టీకి చెందిన ఎర్రబెల్లి వర్ధన్నపేటపై ఫోకస్ పెట్టారు. ‘ఎస్సీ’ రిజర్వుడు స్థానంపై దయాకర్ రావు దృష్టి పెట్టడం ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. 2028 ఎన్నికలే లక్ష్యంగా ఎర్రబెల్లి అడుగులు వేస్తున్నారు. మరో రెండేళ్లలో దేశవ్యాప్తంగా జరిగే డీలిమిటేషన్లో వర్ధన్నపేట స్థానం ఎస్సీ నుండి జనరల్ కు మారుతుందని దయన్న ముందస్తుగా దస్తీ చేసుకున్నారు.

**అరూరి పార్టీ మార్పుతో...**

ఇక వర్ధన్నపేట నియోజకవర్గం నుంచి రెండు సార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అరూరి రమేష్ తాజా రాజకీయ పరిణామాలతో బీజేపీలో చేరుతున్నారనే వార్తల నేపథ్యంలో.. ఇక ఎర్రబెల్లికి వర్ధన్నపేటలో సొంత పార్టీ బీఆర్ ఎస్ నుంచి పోటీ లేకుండా పోయింది. తన పుట్టినిల్లు వర్ధన్నపేట.. మెట్టిని ల్లు పాలకుర్తి నియోజకవర్గం అని ప్రతి సభలోనూ




చెప్పుకునే దయాకర్ రావు.. 2023 ఎన్నికల్లో తన మెట్టినిల్లు పాలకుర్తిలో ఓటమి చెందడంతో సొంత నియోజకవర్గం వర్ధన్నపేటపై ఫోకస్ పెట్టారు.

**-డబుల్ హ్యాట్రిక్ లీడర్..**

రాజకీయాల్లో అంచెలంచెలుగా ఎదిగిన ఎర్రబె ల్లి దయాకర్ రావు 1994, 1999, 2004లో వర్ధన్నపేటలో మూడు సార్లు వరుసగా గెలిచి హ్యా ట్రిక్ సాధించారు. 2008 లో జరిగిన వరంగల్ పార్లమెంట్ ఉప ఎన్నికల్లోనూ టీడీపీ నుంచి విజయం సాధించారు. దేశంలో కాంగ్రెస్ అధి కారంలో ఉండి, వరంగల్ పార్లమెంట్ స్థానంపై అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రత్యేక దృష్టి సాధించినా ఆయన గెలుపొంది తన సత్తా నిరూపించుకున్నారు. అనంతరం 2009, 2014, 2018లో పాలకుర్తి నుంచి వరుసగా పోటీ చేసి ఎమ్మెల్యేగా హ్యాట్రిక్ సాధించారు. రెండు అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి హ్యాట్రిక్లు కొట్టిన నేతగా అరుదైన రికార్డు సాధించారు. 2016 లో తెలుగుదేశం పార్టీని వదలి.. అప్పటి సీఎం కేసీఆర్ సమక్షంలో టీఆర్ఎస్ సభ్యత్వం తీసుకున్నారు. 2018లో 6వ సారి గెలిచాక ఎర్రబెల్లి చిరకాల కోరికైన మంత్రి పదవి వరించింది. రాష్ట్ర పంచాయితీరాజ్, గ్రామీణాభివృద్ధి. నీటిపారుద లశాఖ మంత్రిగా పనిచేశారు. రాష్ట్రంలో, జిల్లాలో హవా నడిపించారు. 2023 లో తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఏడోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకున్న ఎర్రబెల్లి దయాకర్ రావు అనూహ్యం గా.. కాంగ్రెస్ అభ్యర్థిని మామిడాల యశశ్విని రెడ్డి చేతిలో ఓటమి పాలయ్యారు. -

**పుట్టినిల్లుపై ఫోకస్**

తన సొంత, పాత నియోజకవర్గమైన వర్ధన్నపేట పై మాజీ మంత్రి ఆశలు పెట్టుకున్నారు. 2025 లో దేశవ్యాప్తంగా జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో ప్రస్తుతం ఎస్సీకి రిజర్వుగా ఉన్న వర్ధన్నపేట జనరలు మారుతుందని ఎర్రబెల్లి ఆశిస్తున్నారు. పైగా వర్ధన్నపేట నియోజకవర్గం లోనే తన స్వగ్రామం పర్వతగిరి ఉండటం కూడా ఆయనకు కలిసి వచ్చే అంశం. దీంతో ఆయన అదే నియోజకవర్గం నుంచి పోటీకి ఆసక్తి చూపుతున్నారు. కొద్ది రోజులుగా వర్ధన్నపేట పరిధిలో పలు కార్యక్రమాలు, ఫంక్షన్లకు హాజరవుతున్నారు. వీలైనంత ఎక్కువ.. పర్వతగిరిలోనే ఉంటూ స్థానికులతో మమేకమవుతున్నారు. ఈ క్రమంలో పార్టీ శ్రేణులకు నేనున్నా అంటూ.. కష్టనష్టాల్లో అండగా నిలుస్తానని.. ఏ సమస్య ఉన్న తన వద్దకు రావాలని కార్యకర్తలకు భరోసా ఇస్తున్నారు. క్యాడర్ పార్టీని వీడి వెళ్లకుండా కాపాడుకునే ప్రయత్నం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఆయన మనసులో ఉన్న టార్గెట్ 2028 ని నెరవేర్చుకునేందుకు ఇప్పటి నుంచే పావులు కదుపుతున్నా రు. తాజాగా ఎమ్మెల్సీ కవిత అరెస్టుకు నిరసనగా చేపట్టిన కార్యక్రమంలో ఆయన వర్ధన్నపేటలోనే స్థానిక నేతలతో కలిసి ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్నారు




## పవన్ ఓజి కొత్త పోస్టర్ విడుదల

టాలీవుడ్ హీరో పవన్ కల్యాణ్ నటిస్తోన్న తాజా చిత్రం 'ఓజీ'. 'సాహో' ఫేం సుజీత్ దర్శకత్వంలో వస్తున్న ఈ చిత్రం సెప్టెంబర్ 27న ప్రేక్షకుల ముందుకురానుంది. జపాన్ బ్యాక్‌డ్రాప్‌లో గ్యాంగ్‌స్టర్ కథాంశంతో ఈ సినిమా సిద్ధమవుతుండగా.. ప్రస్తుతం ఎన్నికల సందర్భంగా మూవీ షూటింగ్ కొన్ని రోజులు వాయిదా పడింది. అయితే ఈ సినిమా నుంచి ఇప్పటికే ఫస్ట్ లుక్‌తో పాటు గ్లింప్స్ విడుదల చేయగా అభిమానులను అలరించిన విషయం తెలిసిందే. తాజాగా ఈ మూవీ నుంచి సంగీత దర్శకుడు తమన్ కొత్త పోస్టర్‌ను పంచుకున్నాడు. ఇక ఈ పోస్టర్‌లో కత్తి పట్టుకుని ప్రత్యర్థులను తెగనరుకుతున్నట్లు పవన్ కనిపిస్తున్నాడు. ఇందులో పవన్ లుక్ చాలా పవర్ ఫుల్‌గా ఉంది. ఇక యాక్షన్ థ్రిల్లర్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో పవన్‌కు జోడీగా ప్రియాంక అరుళ్ మోహన్ నటిస్తుంది. అర్జున్ దాస్, శ్రియా రెడ్డిలు కీలకపాత్రలు పోషిస్తున్నారు. బాలీవుడ్ నటుడు ఇమ్రాన్ హష్మీ ప్రతినాయకుడిగా కనిపించనున్నాడు. మరోవైపు, పవన్.. క్రిష్ దర్శకత్వంలో 'హరిహర వీరమల్లు', హరీశ్ శంకర్ దర్శకత్వంలో 'ఉస్తాద్ భగత్‌సింగ్' చిత్రాల్లో నటిస్తున్నారు.

## రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు


వారం వారం టీవీ ఛానల్‌లో 'జబర్దస్త్' షోతో ఎందరినో అభిమానులను సంపాదిస్తున్న రష్మి గౌతమ్ సామాజిక మాధ్యమాల్లో కూడా చాలా చురుకుగా ఉంటుంది. ఒక పక్క యాంకరింగ్ చేస్తూనే, మరో పక్క సినిమాల్లోనూ నటిస్తూ ఉంటుంది రష్మి. తన సామాజిక మాధ్యమంలో ఎప్పటికప్పుడు తన తాజా ఫోటోలను పెడుతూ కనువిందు చేస్తూ ఉంటుంది. ఆమెకి స్టైల్ గా ఎలా ఉండాలో బాగా తెలుసనీ, అలాగే ఎటువంటి అవుట్ ఫిట్స్ వేసుకుంటే ఆమె బాగుంటుందో ఆమె అభిమానులు ఆమె ఫోటోలపై వ్యాఖ్యానాలు కూడా పెడుతూ వుంటారు. ఇన్‌స్టాగ్రామ్ లో రష్మికి 4.9 మిలియన్ ఫాలోవర్లు వున్నారంటే ఆమె ఎంత పాపులర్ సెలబ్రెటీనో అర్థం చేసుకోవచ్చు. తన సామాజిక మాధ్యమం ద్వారా పెంపుడు జంతువులకు సపోర్టివ్ గా ఎక్కువగా మాట్లాడుతూ వాటిగురించి ఎంతో తపన పడుతూ ఉంటుంది రష్మి. అలాగే సామాజిక మాధ్యమాల్లో తన గురించి ఎవరైనా ఏమైనా మాట్లాడినా కూడా వెంటనే వాళ్ళకి తగు రీతిలో సమాధానం ఇస్తూ ఉంటుంది. సమాజంలో జరుగుతున్న కొన్ని సంఘటనలు, సమస్యలపై కూడా సామాజిక మాధ్యమంలో తనదైన రీతిలో గళం విప్పుతుంది.. రష్మి గౌతమ్ ఇప్పుడు కాదు సుమారు రెండు దశాబ్దాల క్రితమే సినిమాల్లోకి ఆరంగేట్రం చేసింది. ఉదయ్ కిరణ్ కథానాయకుడిగా నటించిన 'హోలీ' (2002) అనే సినిమా ద్వారా సినిమా ఎంట్రీ ఇచ్చింది. ఆ తరువాత వరసగా చాలా సినిమాలు చేసినా 2015లో వచ్చిన 'గుంటూరు టాకీస్' రష్మికి చాలా మంచి పేరు తీసుకొచ్చింది. సినిమాలోనే కాకుండా టీవీ లో కూడా చాలా షోస్ కి యాంకరింగ్ చేసి ఎంతో పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుంది రష్మీ. ఇప్పుడు 'జబర్దస్త్' షోకి వ్యాఖ్యాతగా వ్యవహరిస్తోంది, అలాగే 'ఢీ' అనే షో కికూడా వ్యాఖ్యాతగా చేస్తూ ఎంతోమంది అభిమానుల ప్రేమలను గెలుచుకుంటోంది రష్మి.



## కల్కితో తెలుగులోకి దీపిక ఎంట్రీ

టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇస్తోన్న బాలీవుడ్ భామల్లో దీపికా పదుకొణె ఒకరు. ప్రభాస్ హీరోగా తెరకెక్కుతున్న 'కల్కి 2898 ఏడీ'లో ఆమె హీరోయిన్‌గా ఎంపికైన సంగతి తెలిసిందే. వాస్తవానికి దీపికా కొన్నాళ్ల క్రితమే ఇక్కడి వారిని అలరించాల్సి ఉంది. కానీ, వీలుపడలేదు. ఆ ఎ÷–లాష్‌బ్యాక్ ఏంటంటే.. 'ప్రేమించుకుందాం రా', 'బావగారూ బాగున్నారా', 'టక్కరి దొంగ', 'శంకర్‌దాదా ఎంబీబీఎస్' తదితర చిత్రాలతో మెప్పించిన దర్శకుడు జయంత్ సి. పరాన్జీ. రణ్‌దీప్, మృదుల జంటగా ఆయన 'లవ్ 4 ఎవర్' చిత్రాన్ని రూపొందించారు. అందులోని ప్రత్యేక గీతంలో దీపికా నటించారు. కారణం తెలియదుగానీ ఆ సినిమా విడుదల కాలేదు. తెలుగు ప్రేక్షకులకు 'హాయ్' చెప్పే అవకాశాన్ని అప్పుడు మిస్సైన ఆమె ఇప్పుడు సిద్ధంగా ఉన్నారు. 'కల్కి 2898ఏడీ' చిత్రం మే 9న విడుదల కానుంది. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో భారీ బడ్జెట్‌తో దర్శకుడు నాగ్ అశ్విన్ తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్, దిశా పటానీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. తాను కూడా ఈ ప్రాజెక్టులో భాగమైనట్లు రాజేంద్ర ప్రసాద్ ఓ ఈవెంట్‌లో తెలిపారు. మహాభారతంతో మొదలై క్రీస్తుశకం 2898లో పూర్తయ్యే కథతో ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు ప్రకటించి సినీ ప్రియుల్లో అంచనాలు రెట్టింపు చేశారు డైరెక్టర్. కన్నడ చిత్రం 'ఐశ్వర్య'తో తెరంగేట్రం చేసిన దీపికా 'ఓం శాంతి ఓం'తో బాలీవుడ్‌లో అడుగుపెట్టారు. 'కాక్‌టైల్', 'రేస్ 2', 'చెన్నై ఎక్స్‌ప్రెస్', 'బాజీరావ్ మస్తానీ', 'పఠాన్' వంటి చిత్రాల్లో వైవిధ్య పాత్రలు పోషించి మెప్పించారు. 'బిల్లూ', 'దమ్ మారో దమ్', 'బాంబే టాకీస్', 'రాబ్తా', 'సర్కస్' సినిమాల్లోని స్పెషల్ సాంగ్స్‌లో నటించి అలరించారు. 'కల్కి'తోపాటు 'సింగం అగైన్'తో బిజీగా ఉన్నారామె. సింగం ఫ్రాంఛైజీలో తెరకెక్కుతున్న మూడో సినిమా ఇది. అజయ్ దేవ్‌గణ్ హీరో. వ్యక్తిగతంగా దీపికా అభిమానులకు కొన్ని రోజుల క్రితం శుభవార్త చెప్పారు. తాను తల్లికాబోతున్నట్లు సోషల్ మీడియా వేదికగా ఆనందం వ్యక్తం చేశారు.








## వైభవంగా వెంకటేశ్ కూతురు వివాహం

టాలీవుడ్ సీనియర్ నటుడు దగ్గుబాటి వెంకటేష్ రెండో కుమార్తె హవ్యవాహిని వివాహం శుక్రవారం హైదరాబాద్‌లో ఘనంగా జరిగింది. విజయవాడకు చెందిన డాక్టర్ పాతూరి వెంకటరామారావు కుమారుడు డాక్టర్ నిషాంత్ తో కలిసి హవ్యవాహిని ఏడడుగులు వేసింది. రామానాయుడు స్టూడియోస్‌లో ఈ వివాహ వేడుక జరుగగా.. ఇరు కుటుంబసభ్యులు, సన్నిహితుల సమక్షంలో ఈ వేడుక జరిగింది. కాగా ప్రస్తుతం దీనికి సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

## విడుదలకు సిద్ధం అవుతున్న ఫ్యామిలీస్టార్

రౌడీ హీరో విజయ్ దేవరకొండ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఫ్యామిలీ స్టార్'. గీతగోవిందం సినిమాతో బాక్సాఫీస్‌ను షేక్ చేసిన పరశురాం ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తుండగా.. మృణాళ్ ఠాకూర్ ఈ సినిమాలో హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ సినిమా ఏప్రిల్ 5న ప్రేక్షకుల ముందుకు రానున్న విషయం తెలిసిందే. ఇక విడుదల తేదీ దగ్గరపడుతుండటంతో చిత్రయూనిట్ ప్రమోషన్స్ షూరు చేసింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి గ్లింప్స్‌తో పాటు టీజర్ విడుదల చేయగా మంచి రెస్పాన్స్ దక్కించుకుంది. ఇదిలావుంటే తాజాగా మూవీ నుంచి మేకర్స్ సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ షూటింగ్ పూర్తయినట్లు విజయ్ దేవరకొండ తాజాగా సోషల్ మీడియా వేదికగా ప్రకటించాడు. దీనితో పాటు ఒక షార్ట్ వీడియో కూడా పంచుకున్నాడు. ఇక ఈ సినిమాలో కుటుంబ బాగోగులు చూసుకునే ఫ్యామిలీ మ్యాన్‌గా, బయట రౌడీల బెండు తీసే పవర్‌ఫుల్ మ్యాన్‌గా విజయ్ దేవకొండ ఇందులో కనిపించనున్నారు. కూల్ ఫ్యామిలీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా ప్రేక్షకులను అలరించనున్న ఈ చిత్రానికి గోపీ సుందర్ సంగీతం అందిస్తున్నాడు. శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ పతాకంపై దిల్ రాజు, శిరీష్ నిర్మిస్తుండగా.. ఎస్‌వీసీ బ్యానర్‌లో వస్తున్న 54వ చిత్రమిది.

Printed,Published by,Owened by **GADDAM NAGARAJU &** Printed at ,arun publication ,HNO 51/1 indhiramma colony,phase 1,nizampet, Hyderabad **RNI. NO TELTEL/2022/83463 &** Published at .HNO 3-123shivanagar colony,Ellanda, Wardhannapet, warangal 506313.. telangana
**EDITOR : GADDAM NAGARAJU . CELL :9494923460 . Website : WWW.tharangalu.com Email : nagarajugaddam009@gmail.com**